ANDHRA JYOTI, VIJAYAWADA. Regd, No. H 543

ఉదయం ★★★ Telephone 4343

50 వేల ఏండ్లనాటి మానవ నివాసాలు

న్యూఢిల్లీ, నవంబర్ 22 — మహారాష్ట్రలోని అహ్మద్‌నగర్ జిల్లాకు చెందిన ధావల్జూరి గ్రామానికి సమీపాన 40—50 వేల సంవత్సరాలనాటిగా భావిస్తున్న అతి పురాతన మానవ నివాస కేంద్రాలు వాటిలో బయల్పడినట్లు విద్యాశాఖ సహాయ మంత్రి శ్రీ నవల్ కిషోర్ శర్మ నేడు లోకసభలో తెలిపారు.

ఈ కేంద్రంలో నివాసాలు దగ్గర దగ్గరగా వున్నవని. అక్కడ త్రవ్వకాలలో, ఈటెలు, అంపాలు లభించాయని తమకు గొన్నారు.

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

సంపుటి 12 :: సంచిక 141 | విజయవాడ, నవంబరు 23, 1971 మంగళవారం | 6 పేజీలు :: 18 పైసలు

తప్పక చూడండి!
రామ విజేతా ఫిల్మ్స్
రామాలయం
నిర్మాత కె. బాబూరావు దర్శకత్వం కె.వి. ప్రభాకర్
SUVARNA
రామాలయం-రామాలయం-రామాలయం

శరణార్థులకోసం రాష్ట్రంలో రెండు కోట్ల మేరకు పన్నులు

మంత్రివర్గం సమావేశంలో తుది నిర్ణయం

జాలర్ల లైసెన్సింగ్ ఫీజు రద్దు తీర్మానం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, నవంబర్ 22 — బంగ్లాదేశ్ శరణార్థుల సహాయార్థం రాష్ట్రంలో విధించ నుద్దేశించిన అదనపు లెవీకి సంబంధించిన ప్రతిపాదనలపై రాష్ట్ర మంత్రివర్గం నేడు తుది నిర్ణయం తీసుకున్నది.

ఈ అదనపు లెవీలు రెండవ మంత్రి మూడు కోట్ల వరకు (ఎఫుత్వం (వకంగుంచి వసూలు చేయనున్నదని తెలుస్తున్నది.

అదనపు లెవీల వసూళ్లతోడు రేపటి నుంచి ప్రారంభంకానున్న రాష్ట్ర శాసనసభ శీతాకాలపు సమావేశంలో తర్వాత రానున్న అనేక అంశాల గురించి పరిశీలించేందుకు మంత్రివర్గం మూడున్నర గంటలకు పైగా సమావేశమైంది.

శ్రీ పి. వి పత్రికా గోష్ఠి

మంత్రివర్గం సమావేశానంతరం ముఖ్య మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు పత్రికల వారితో మాట్లాడుతూ, అదనపు లెవీలకు సంబంధించిన ప్రతిపాదనల స్వభావం వివరించడానికి నిరాకరించారు.

రాష్ట్రంలో జాలర్లకు లైసెన్సింగ్ ఫీజు రద్దు చేయాలని మంత్రివర్గం నిర్ణయించినదని శ్రీ పి. వి. చెప్పారు. ఇందువల్ల సుమారు 30 లక్షల మంది జాలర్లు లాభించగలరని చెప్పారు. స్వతంత్ర సముద్రజలాల కాలపరిధి నీరు స్వేచ్ఛగా చేపలు పట్టుకోవడం కు వీలు కల్పించి వున్నవని.

విదేశ యాత్రలపట్ల లోకసభ సభ్యుల ఆసక్తి

న్యూఢిల్లీ, నవంబరు 22 — వివిధ సందర్భాలలో విదేశాలకు పంపించే సాంస్కృతిక ప్రతినిధివర్గాలలో తమను కూడా చేర్చుకొనవలెనని సంగీతంలో ప్రావీణ్యంగల సభ్యుడు నేడు లోకసభ అధ్యక్షుని కోరారు.

కడచిన మూడు సంవత్సరాలలో భారత ప్రభుత్వం పంపించిన సాంస్కృతిక ప్రతినిధివర్గాల సంఖ్య, ఆ ప్రతినిధి వర్గాల వివరాలను సభ వారికి తెలియజేయగా కొందరు సభ్యులు అలా కోరారు.

తమకు తులా బాయింతడం బాగా వచ్చునని, మరొక సభ్యుడు నితార్ బాగా బాయింతగలదని అధికార కాంగ్రెసు సభ్యుడు శ్రీ రామసహాయం పాండ్యే తెలియజేశారు.

పరిహాసం జరిపి తప్పకుండా నిపారసు చేయగలవని స్పీకర్ శ్రీ థిల్లాన్ అనగానే సభలో అందరూ నవ్వారు.

"ఏదీ, కొంచెం నవ్వండి"

రాష్ట్ర ప్రభుత్వం వేయనున్న అదనపు పన్నులను సంతోషంగా భరించాలని ముఖ్యమంత్రి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

"మనం ఏ పేరు పెట్టుకున్నా అడ్డు చెప్పేటట్టున్నారు అందుకని మన పార్టీకి "పేరు లేని పార్టీ" అని పేరు పెట్టుకోవడం మంచిది."

వింగవూర్ ప్రధానితో శ్రీ స్వర్ణసింగ్ భేటీ

న్యూఢిల్లీ, నవంబర్ 22 — విదేశీ వ్యవహారాల మంత్రి శ్రీ స్వర్ణసింగ్ నేడు రాష్ట్రపతి భవనంలో సింగపూరు ప్రధాని శ్రీ లీ కువాన్ యూని కలుసుకున్నారు.

అంతకుపూర్వం శ్రీ లీ ఆర్థిక వ్యవహారాల మంత్రి శ్రీ ఎన్. పాలిక్‌తో సమావేశం జరిపారు.

శ్రీ స్వర్ణసింగ్‌తో సమావేశం జరిపిన ముఖ్య శ్రీ రామాలను సందర్శించి మహాత్మాగాంధీ సమాధిమీద పుష్పగుచ్ఛం ఉంచారు.

కరీంగంజ్ పై పాక్ సేనల కాల్పులు

షిల్లాంగ్, నవంబర్ 22 — అస్సాంలోని కరీంగంజ్ పట్టణంపై నిన్న పాకిస్తాన్ పై పక్కలు కాల్పులు జరపగా మరణించినవారి సంఖ్య నేడు అధికమైంది.

నిన్న రాత్రి జరిపిన కాల్పులతో ఒక వ్యక్తి మరణించడంతో మృతులసంఖ్య పెరిగింది.

పాక్ విమానాలచే భారత గగనపరిధి అతిక్రమణ

న్యూఢిల్లీ, నవంబరు 22 — పశ్చిమబెంగాల్‌లో రాజమాటి సమీపంలో బోర్డర్ ప్రాంతం మీదుగా నాలు పాకిస్తాన్ జెట్ విమానాలు భారత గగన పరిధిని అతిక్రమించినట్లు అధికార ప్రతినిధి నేడిక్కడ ఎత్తికల వారితో చెప్పారు.

పాక్ విమానాలు భారత వైమానిక దళానికి చెందిన "నాట్" తరిమివేసినట్లు అధికారులు పేర్కొన్నారు.

తూర్పురంగంలో భారత భూభాగంపై గూఢచారి చర్యలు జరపడానికి పాకిస్తాన్ వైమానిక దళం ప్రయత్నించడం ఇదే మొట్టమొదటిసారి.

ఉదకమండలంలో నివసనిర్మాణం జరుగుతుండగా నవంబర్ 20 వ తేదీన జరిగిన ప్రమాదంలో ఇద్దరు కూలీలు దుర్మరణం చెందారు.

అంగారక గ్రహం చేరువలో వోస్టాక్ రోదసి నౌకలు

మాస్కో, నవంబర్ 22 — రష్యా ప్రయోగించిన రెండు మార్స్ రోదసి నౌకలలో ఒకటిగాని, రెండుగా అంగారక గ్రహంలో దిగగలవన్న తీరా గానం మధ్య అవి విన్న తమ లక్ష్యాన్ని సమీపిస్తున్నట్టు తెలియవచ్చింది.

కాని మార్స్-2, మార్స్-3 రోదసి నౌకలు ఎంతదూరం వచ్చాయనేది, అవి ఏ లక్ష్యాలను సాధించవలసినవి సోవియెట్ శాస్త్రవేత్తలు ఆశిస్తున్నారో అధికారులు ఇంతవరకు మాత్రం వెల్లడించలేదు.

అయితే ఈ రెండు రోదసినౌకలు సక్రమంగా పనిచేస్తున్నవని, అంగారక గ్రహం చేరువలోకి వెళ్ళనున్నవని ఇక్కడి అధికారులు తెలియజేశారు.

అమెరికా ప్రయోగించిన మారినర్-9 రోదసినౌక క్రింటి సోమవారం అంగారక కక్ష్యలో ప్రవేశించింది. అందే రష్యన్ మార్స్ రోదసినౌకల ద్వయం అమెరికా మారినర్ కంటే వారం పది రోజుల వెనుక అంగారక గ్రహాన్ని చేరనున్నవన్నమాట.

అంగారక గ్రహోపరితలాన్ని పెద్ద తుపాను క్రమ్ముకొని వుండడం వల్ల మారినర్ చిత్ర సేకరణ కార్యక్రమానికి అంతరాయం కలిగింది మారినర్ తన టెలివిజన్ కెమెరాలద్వారా పరిశుభ్రమైన చిత్రాలను తీయడానికి బదులుగా అంగారక గ్రహంలో దూళి తుపాను అణగారిపోవడం కనీసం రెండు వారాల వరకు జరగకపోవచ్చునని అమెరికన్ శాస్త్రజ్ఞులు అభిప్రాయ పడుతున్నారు.

చౌకబియ్యం డిపోలలో అవకతవకలు

నిఘా శాఖ తనిఖీలలో వెల్లడైనట్టు సూపరింటెండెంట్ శ్రీ గురునాథరావు వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్ నవంబర్ 21 — రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలో నిఘాశాఖ జరిపిన తనిఖీలలో చౌక ధరల దుకాణాలకు సప్లయిచేసిన బియ్యం దుర్వినియోగం జరుగుతున్నట్టు కనుగొన్నారు

ఈ తనిఖీల వల్ల చౌకదుకాణాలలో జరిగే పెద్ద అవకతవకలు బయటపడినట్టు నిఘా శాఖ పోలీస్ సూపరింటెండెంట్ శ్రీ గురునాథరావు పత్రికా విలేకరులతో చెప్పారు.

పెద్దచోట్ల చౌకదుకాణాలలో బియ్యం కలవలో కొరత కనబడినది. రికార్డులలో చూపిన నిలవ పరిస్థితికి, యదార్థ నిల్వలకు తేడాలు కనిపించినవని ఆయన అన్నారు.

కొన్నిచోట్ల స్టాక్ రికార్డు కాని, సేల్స్ రికార్డు కాని లేవు పరిశీలించిన బియ్యం కిలోగ్రాము రూపాయికి మించి అమ్ముతున్నట్టు కనుగొన్నాడు. రవాణా చార్జీలు అధికం కావడంవల్ల కిలో రూపాయికి అమ్మలేక పోతున్నామని చౌకదుకాణాలవారు చెప్పినట్టు తెలుస్తున్నది. కిలోగ్రాము అయిదునుంచి పదిపైసలు ఎక్కువగా దరకి అమ్ముతున్నట్టు కనుగొన్నారు.

చౌకదుకాణాలకు పంపిణీ చేసిన బియ్యాన్ని గ్రామానికి చేర్చకుండా సప్లయి కేంద్రం వద్దనే అమ్మివేసిన ఉదంతాలు కూడా వున్నాయని, తక్కువ కొంతలతో అమ్ముతున్న ఉదంతాలు కొన్ని తెలిసినవని శ్రీ గురునాథరావు చెప్పారు.

కాకినాడలో ఒక దుకాణంలో కిలో రూపాయివంతున అమ్ముతున్నప్పటికీ మూడుతూ కిలో కి 950 గ్రాములే ఇస్తూ వుండడం కనుగొన్నారు అదే పట్టణంలో మరొక దుకాణాదారు దరం సూచిక పట్టికలో కిలోగ్రాము 1.10 పైసలకు అమ్ముతున్నట్టు వ్రాశారు.

కిలోగ్రాము రూపాయి వంతున అమ్మడం వల్ల నష్టం వస్తున్నదని దుకాణాలను మూసివేసిన సంఘటనలు కూడా వున్నాయి.

అవకతవకలు జరుగుతున్నచోట్ల వాటి గురించి జిల్లా అధికారులకు తెలియజేయడం జరిగిందని ఆయన చెప్పారు. అయితే ప్రస్తుతం ఆహార ధాన్యాల వ్యాపారి లైసెన్సు కలిగివుండవలసిన అవసరం లేదు కనుక లైసెన్సింగ్ ఉత్తరువు కింద వీరిపై న్యాయ సంబంధమైన చర్యతీసుకొనడానికి అవకాశం లేదని ఆయన వివరించారు. అవకతవకలు జరుగుతున్నట్టు కనుగొన్న దుకాణాలకు ఇకముందు బియ్యం సప్లయి నిలిపివేయడం మాత్రం జరుగుతుందని శ్రీ గురునాథరావు చెప్పారు.

కొన్ని పట్టణాలలో వినియోగదారులకు గుర్తింపు కార్డులు జారీ చేస్తున్నారని, అందువల్ల వినియోగదారులకే బియ్యం సప్లయి జరుగుతున్నదా లేదా అన్న విషయం ఎప్పటికప్పుడు పరిశీలించడానికి వీలు వుంటుందని ఆయన చెప్పారు.

గుర్తింపు కార్డుల పద్ధతిని అన్ని ప్రాంతాలకు వర్తింపచేయడం గురించి పరిశీలన జరుగుతున్నదని దీనివల్ల చౌక దుకాణాలలో అవకతవకల నివారణకు అవకాశం ఏర్పడుతుందని ఆయన చెప్పారు.

నిఘాశాఖపట్టుకున్న బియ్యం జప్తు

హైదరాబాద్, నవంబర్ 22 — పౌరసరఫరాల శాఖ నిఘావిభాగం వారు చుట్టుపక్కన 20 అడిగి ఎలబడుల. 18 291 అక్రమ బియ్యం, అత్యవసర వస్తువుల చట్టం కింద దినపత్రికల అప్పుచేశారని నిఘాశాఖ సూపరింటెండెంట్ శ్రీ గురునాథరావు పత్రికా విలేకరులతో చెప్పారు.

ఈ సంవత్సరం జూలైలో శేరుకు దొంగ

(మిగతా 3 వ పేజీలో)

అసెంబ్లీ స్పీకర్ పదవికి శ్రీ కాజ రామనాథం?

కాంగ్రెసుపార్టీ అభ్యర్థిగా నియమించే అవకాశం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, నవంబర్ 22 — రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ పదవికి కాంగ్రెసు అభ్యర్థిగా శ్రీ కాజ రామనాథంగార్ని నిర్ణయించవచ్చునని నేడిక్కడ తెలియవచ్చింది.

శ్రీ పి. వి. సుబ్బారెడ్డిని ఉపముఖ్య మంత్రిగా నియమించినందువల్ల స్పీకర్ పదవికి ఖాళీ ఏర్పడింది.

కొత్త స్పీకరును అసెంబ్లీ 25 వ తేదీన ఎన్నుకుంటుంది.

గంగా, కావేరి నదులను కలిపే పథకం

త్వరలో సమితి బృందం రాక: డాక్టర్ కె.ఎల్. రావు ప్రకటన

న్యూఢిల్లీ నవంబర్ 22 — గంగానదిని కావేరి నదిని కలిపే జాతీయ జలాల గ్రిడ్ పథకం చేపట్టడానికి సంబంధించి సలహాపై రెండవ అభిప్రాయం ప్రకటించడానికి ఐక్యరాజ్య సమితి నిపుణుల బృందం త్రిపెండర్ రెండవ వారంలో ఇండియా రానున్నట్లు డాక్టర్ కె. ఎల్. రావు రాజ్యసభకు చెప్పారు.

ఇండియా ఇంతవరకు ఎన్నడూచేపట్టనంత పెద్ద స్థాయిలో పథకంవున్నందువల్ల రెండవ అభిప్రాయం కోరడం జరిగిందని ఆయన ప్రశ్నోత్తరాల సమయంలో చెప్పారు.

భారతీయ ఇంజనీర్లు తయారుచేసిన ప్రాథమిక నివేదిక ప్రయత్నానికి అందిందని అయితే పథకానికి అయిన ఖర్చుకు తగినట్లు ప్రయోజనాలు వుంటాయా అన్న అంశం ప్రభుత్వం పరిశీలిస్తున్నదని మంత్రి వివరించారు.

సమితి బృందం అభిప్రాయం తెలపడానికి నాలుగు నెలల వ్యవధి అవసరం కావచ్చునని ఆయన అన్నారు.

రాజ్యాంగం 25 వ సవరణ బిల్లు

న్యూఢిల్లీ, నవంబర్ 22 — రాజ్యాంగం 25 వ సవరణ బిలు నవంబర్ 29, 30 వ తేదీలలో లోకసభ ఉన్నకు రావచ్చు. ఆ తర్వాత రాజ్యసభ ఈ బిల్లును పరిశీలిస్తుంది.

జలాంతర్గాముల నిర్మాణానికి భారత ప్రభుత్వం యోచన

బొంబాయి, నవంబర్ 22 — ఇండియా తన నౌకా దళాన్ని పటిష్టం చేసుకొనడానికి జలాంతర్గాములను నిర్మించాలని యోచిస్తున్నది.

రక్షణోత్పత్తిశాఖ కార్యదర్శి శ్రీ జి. ఎస్. షేల్ ఇక్కడ పత్రికల వారితో మాట్లాడుతూ ఏ విధానాలను ఎన్నిక చేయాలన్న సమస్యను, జలాంతర్గాముల నిర్మాణాన్ని ఎక్కడ చేపట్టాలన్న సమస్యను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని అన్నారు.

ఈ విషయమై ఖచ్చితంగా జానేమీ చెప్పలేనప్పటికీ ఈ జలాంతర్గాములను బొంబాయిలోని మజగాన్ నౌకా నిర్మాణ కేంద్రంలో గాని, విశాఖపట్నంలోని హిందుస్థాన్ నౌకా నిర్మాణ కేంద్రంలోగాని నిర్మించవచ్చునని ఆయన అన్నారు.

పత్రికా యాజమాన్య వికేంద్రీకరణ చర్య

మంత్రివర్గ కమిటీచే ప్రతిపాదనల పరిశీలన

న్యూఢిల్లీ, నవంబర్ 22 — వార్తా పత్రికల యాజమాన్యం వికేంద్రీకరణకు సంబంధించిన ముసాయిదా ప్రతిపాదనలను అయిదుగురు సభ్యులు గల మంత్రివర్గ కమిటీ పరిశీలిస్తుంది.

ఈ కమిటీలో వ్యవసాయ మంత్రి శ్రీ హెచ్.ఆర్. గోఖలే, ఉక్కుశాఖ మంత్రి శ్రీ మోహన్ కుమారమంగళం, రవాణామంత్రి శ్రీ రాజబహదూర్, సమాచారశాఖ స్టేట్ మంత్రిణి శ్రీమతి నందినీసత్పథి, కంపెనీ వ్యవహారాలమంత్రి శ్రీ కె. వి. రఘునాథరెడ్డి సభ్యులుగా వుంటారు

ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్ అవసరమైనపుడు ఈ కమిటీ ఎదుట హాజరుకావలసి వుంటుందని తెలుస్తున్నది.

అధికధరలపై పోరాటానికి కొత్తయూనియన్

న్యూఢిల్లీ, నవంబర్ 22 — కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ చవాన్ నేడిక్కడ "భారతీయ కొనుగోలుదార్ల సంఘం" కి ప్రారంభోత్సవం చేశారు.

ఈ యూనియన్ ("ఇండియన్ కన్స్యూమర్స్ యూనియన్") ధరల పెరుగుదలను ప్రతిఘటించి, సరుకుల కొర్తు, తక్కువ నాణ్యం సరకులు అమ్మడం వంటి అక్రమ చర్యలలో వాళ్లనే వాణిజ్య వర్గాలలోని "అవినీతి పరులకు" వ్యతిరేకంగా పోరాడుతుంది.

ఈ సంఘం సెప్టెంబర్‌లో రిజిస్టర్ అయింది. పిల్చే ఏడాది ప్రారంభంలో రాజధానిలో ఈ సంఘం అఖిలభారత కొనుగోలుదార్ల ప్రతిపక్ష మహాసభ ఏర్పాటు చేయనున్నది.

ఈ యూనియన్ అధ్యక్షుడైన శ్రీ మనుభాయిషా నేడొక ప్రకటన చేస్తూ, అవసరమైతే ఈ సంఘం "పికెటింగ్ తదితర వాయికూలమైన కార్యాచరణ పద్ధతుల" ద్వారా ధరల పెరుగుదలను అరికట్టుతుందని చెప్పారు.

గత జడ్జెట్ అనంతరం నిర్మాణయుతమైన కొనుగోలుదార్ల ప్రతిపక్షపోరాటం అభివృద్ధి కావాలని కోరిన శ్రీ చవాన్ చెప్పినట్లు అన్నారు: "ఈ ఉద్యమం పెరిగిన ధరలకు వ్యతిరేకం తగ్గింపు ధరలను దోపిడీదారులు వుండాలి"

అంటేగాని ప్రభుత్వం తర్కలకు, దాన్యతకు ఈ ఉద్యమం ప్రత్యామ్నాయం కావాలని అన్నారు.

సమస్యపై ఈ రకమైన దాడివల్లనే పెట్టుబడిదారులు రాగలవని శ్రీ చవాన్ అన్నారు

ఈ ఉద్యమం నిర్మాణాత్మకమైనదిగా, రాజకీయాలకు అతీతమైనదిగా వుండాలని అయన విద్యార్థులకు సూచించారు. ఇదిసమర్థవంతంగా పనిచేయాలంటే, ఉద్యమం ప్రాంతాలవారీగా వుండాలని, కొన్ని సందర్భాలలో పరిశ్రమలవారీగా వుండాలని అన్నారు.

అలాగే పెద్ద పట్టణాలలో, ప్రధాన పైనగరాలలో వార్డులవారీగా స్వచ్ఛంద సంస్థలు ఏర్పడాలని శ్రీ చవాన్ అన్నారు.

తీసుకునే నిర్ణయాలలో భాగస్వాములు గేందుకు అన్ని ప్రాంతాల లోకు వర్తకులు, డీలర్ వర్తకులు కూడా తర్కలలో పాల్గొనడానికి అవకాశంవుండాలని శ్రీ చవాన్ కోరారు.

అమెరికా, బ్రిటన్, కెనడా, జపాన్ వంటి అభివృద్ధిపొందిన దేశాలలో కొనుగోలుదార్ల ఉద్యమం చాలా పేళ్ళుగుకా వున్నదని అన్నారు. ఇండియాలో కూడా అలా జరగాలన్నారు.

ఉద్యమంపై ప్రజలలో విశ్వాసం ఏర్పరచేటట్టుచేయాలన్నారు, కార్యకర్తలు, సభ్యులు పనిలేకుండా కృషి చేయాలన్నారు.

ధరల పెరుగుదల, అవకతవకల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం కొనుగోలుదార్లు ఉద్యమంపైనే ఆధారపడడం లేదని శ్రీ చవాన్ పేర్కొన్నారు. జ్ఞాతమైన ప్రజాస్వామ్యంలో ఉన్నారు, శక్తులు ముఖ్యమైనా అవాంతరం మాత్రమేనని, కాని కొన్ని సంఘ వ్యతిరేక తర్కలకు వ్యతిరేకంగా ప్రజాభిప్రాయం కేంద్రీకరించడం కూడా అంతగా సూ ముఖ్యమైన అంశమని శ్రీ చవాన్ అన్నారు.

గత కొంత కాలంగా పరిస్థితిని ఎదుర్కొనడానికి ప్రభుత్వం అనేక తర్కలు తీసుకొన్నదని అన్నారు.

సలకాత్మ కథ!
సహజ ప్రేమ చిత్రము!
స్వభావసిద్ధమైన నటన
సకుటుంబంగా చూడతగిన చిత్రం
M. బాలయ్య & కంపెనీ వారి
అమృతా ఫిల్మ్స్ వారి
చెల్లెలి కాపురం
శ్రీమతి సీతాదేవి సమర్పణలో
K. విశ్వనాథ్ దర్శకత్వం
నిర్మాతలు: కె. శ్రీనివాసులు, ఎస్. సూర్యనారాయణ
సంగీతం: ఎం. మహాదేవన్
శోభన్ బాబు
జయలలిత

నేడే చూడండి!
జీవితంలో ఏపాటుపడుచూ ధర్మతీరుగా
ప్రేమవిషయంలో, దారిద్ర్యం విషయంలో సారపాటం
జరిగిందో బ్రతుకు రేఖా పాడయి పోతుంది
అన్నపూర్ణ కంబైన్స్
తల్లి కూతుళ్లు
దర్శకుడు జి. రాజశేఖరుడు
సంగీతం: టి. చక్రవర్తి, టి. రామారావు

శ్రీమతి కావిలిపాటి విజయలక్ష్మి వ్రాసిన
'విధివిన్యాసాలు' నవలను ఆదరంగా వారు
తనివితీరా చదివారు. ఆ నవలే నేడు మీరు
నేత్రానందంగా చూస్తున్న .....
నిత్యకళ్యాణమస్తు
తాసిల్దారుగారి అమ్మాయి
నేడే చూడండి!

1971 నవంబర్ 23 మంగళవారం
శ్రీ విరోధికృతునామ సంవత్సర మార్గశిర శుద్ధ పంచమి
పంచమీ: సా॥ 11.55 ఉత్తరాషాఢ సా॥ 5-44
వర్జ్యం: రా॥ 9-46 నుంచి 11-28 వరకు

• • •

1971 నవంబర్ 24 బుధవారం
శ్రీ విరోధికృతునామ సంవత్సర మార్గశిర శుద్ధ షష్ఠి
షష్ఠి: సా॥ 11-38 శ్రవణం: రా॥ 5-53
వర్జ్యం: రా॥ 9-50 నుంచి 11-24 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసోమా జ్యోతిర్గమయ"

చైనా వైఖరి

ఏదటివాడు పెద్దమనిషి అని రుజువు కానంతవరకు అతడిని దొంగగానే కొందరు చూస్తారు. మరి కొందరేమో ఎదటివాడు దొంగగా రుజువు కానంతవరకు అతడిని పెద్ద మనిషిగానే ఎంచుకొంటారు.

ఈ రెండవ వర్గానికి చెందినవారు అప్పుడప్పుడు చిన్న, పెద్ద దెబ్బలను తినవచ్చు. అయినా, వారి వైఖరి సముచితమైంది. మానవ ప్రవృత్తిపట్ల విశ్వాసం ఎంతమాత్రం లేనప్పుడు జీవితం భారం కావడం కద్దు.

అయితే, దొంగను పెద్దమనిషిగా భావించడం, అందువల్ల ఒకసారి కష్ట నష్టాలకు గురికావడం—ఇది జరిగిన తర్వాత, తిరిగి అదే వ్యక్తిని నమ్మినా, తిరిగి అతడి చేతిలో దెబ్బతిన్నా, ఇవతలివాని బుద్ధికుశలతను గట్టిగా శంకించవలసి వస్తుంది.

ఈ విషయాలు వ్యక్తులకేకాక, దేశాలకు కూడా వర్తిస్తాయి.

"హిందీ-చీనీ భాయ్ భాయ్" అన్నంత వరకు ఒకవాడు మనం చైనాను నమ్మడం జరిగింది. ఇది ఎంత పెద్ద నమ్మకమో 1962నాటి సంఘటనలు రుజువు చేశాయి. అయినా, ఇండియాతో మైత్రిని పెంపొందించుకొనడాన్ని కాము ఆకాంక్షిస్తున్నట్టు చైనా ప్రధాని చౌ ఎన్-లై ఈ మధ్య పంపిన సందేశం తర్వాత మనతో స్నేహానికి చైనా తహతహలాడుతున్నట్టు ఢిల్లీ రాజకీయవర్గాలకు చెందిన కొందరు, అధికార వర్గాలకు చెందిన మరికొందరు తీర్మానించుకున్నారు. ఈ వర్గాలవారికి ఐక్యరాజ్యసమితికి చెందిన ఒక ఉపసంఘంలో (థర్డ్ కమిటీలో) చైనా ప్రతినిధి ఇండియాకు వ్యతిరేకంగా, పాకిస్తాన్‌కు అనుకూలంగా చేసిన ప్రసంగం ఆశ్చర్యం కలిగించిందట ఇంత త్వరలోనే వారు 1962 నాటి విషాదానుభవాన్ని మరచిపోయినారంటే వారి జ్ఞాపక శక్తినేకాక, వారి వివేకాన్ని కూడా శంకించవలసి వస్తున్నది.

ఏమైనా మన ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి మాత్రం చైనా ప్రతినిధి ప్రసంగం తనకు ఎంత మాత్రం ఆశ్చర్యాన్ని కలిగించలేదని నిన్న అహ్మదాబాదులో స్పష్టంగా చెప్పడం జరిగింది. అమెతోపాటు వాస్తవిక దృష్టిగలవారెవ్వరు, లోకానుభవం కలిగిన వారెవ్వరు, చైనా ప్రతినిధి ప్రసంగానికి ఆశ్చర్యం చెందనక్కరలేదు.

చైనాకు, మనకు కేవలం సరిహద్దుల విషయంలో వివాదంతోపాటు సిద్ధాంత సంబంధమైన విభేదాలు అనేకం వున్నాయి. ఇంతేకాక సోవియెట్ యూనియన్‌తో ఇటీవల మనకు మరింతగా మైత్రి నెలకొనడం చైనాకు కంటకింపుగా తోచడం సహజం.

ఈ పరిస్థితుల దృష్ట్యా, ఐక్యరాజ్య సమితి ఉపసంఘంలో చైనా ప్రతినిధి బంగ్లాదేశ్ సమస్యను మనమే సృష్టించామని, ఈనాటి ఉద్రిక్త పరిస్థితిని మనమే కల్పించామని మనను నిందించడం సహజమే.

అయితే, దీన్నిబట్టి పాకిస్తాన్ ప్రభుత్వాన్ని బంగ్లాదేశ్ ఊబిలోనుంచి పైకి లాగడానికి చైనా తన కాలు దువద చేసుకోగలదని అనుకోనక్కర లేదేమో

బాహాటంగా చెప్పకపోయినా, ముస్లిం రాజ్యాలు సయితం బంగ్లాదేశ్ విషయంలో పాక్ ప్రభుత్వం మహాపరాధం చేసినట్లు భావిస్తున్నాయి యునైటెడ్ స్టేట్స్ ప్రభుత్వం సయితం ఇందుకు భిన్నమైన తీర్మానానికి రాలేకపోతున్న సూచనలు కానవస్తున్నాయి. ఇంతగా ఈనాడు పాకిస్తాన్‌కు వ్యతిరేకంగా వున్న ఈ ప్రపంచ ప్రజాభిప్రాయాన్ని చైనా నిర్లక్ష్యం చెయలేదు.

పైగా, ఇండియాకోగల మాదో భక్తులు సయితం బంగ్లాదేశ్ విషయంలో పాకిస్తాన్ చర్యలను తీవ్రంగా నిరసిస్తున్నారు. పాకిస్తాన్ పట్ల చైనా ప్రభుత్వం సానుభూతిని వారు హర్షించలేక పోతున్నారు కూడా.

చైనా విరోధులైనా, దాని ప్రభుత్వ వాస్తవిక దృష్టిని, దాని రాజనీతి చతురతను కాదనలేరు. ఈ వాస్తవిక దృష్టి కారణంగానే, ఈ రాజనీతి చతురత కారణంగానే, పాకిస్తాన్‌కు వాక్సహాయాన్ని మించి అన్య సహాయాన్ని ప్రస్తుత పరిస్థితిలో చైనా చేయకపోవచ్చు. ఇంతకు మించి వెళ్ళితే మరికొంత ఆయుధ సహాయాన్ని అందజేయవచ్చు.

ఏమైనా అన్ని పరిణామాలను ఎదుర్కొనగల జాగరూకతతో మనం వ్యవహరించాలి. ఒకే తప్పును రెండుసార్లు చేయడం వ్యక్తుల విషయంలో కొంతవరకు క్షంతవ్యం కావచ్చునేమోగాని, దేశాల విషయంలో, ప్రభుత్వాల విషయంలో ఇది ఎంత మాత్రం క్షంతవ్యం కాదు.

జంతర్ మంతర్ కేసు విచారణ

29 వ తేదీకి వాయిదా

న్యూఢిల్లీ, నవంబర్ 22 — ఇక్కడ జంతర్ మంతర్ రోడ్డులోని ఏడవ నెంబరు భవనంలోవున్న అఖిలభారత కాంగ్రెసు కమిటీ ప్రధాన కార్యాలయాన్ని కొత్త కాంగ్రెసు ఆక్రమించుకొనడంవల్ల ఉత్పన్నమైన కేసు విచారణను నేడు సబ్-డివిజనల్ మేజిస్ట్రేట్ శ్రీ ఎ. డి. కటింగ్ నవంబర్ 29 వ తేదీకి వాయిదా వేశారు.

ఈ విచారణలో తమను మూడవ పక్షంగా పరిగణించాలని కోరుతూ దుఖ్తర్లు సమర్పించిన అర్జీని ఎఐసిసి, అసిసు ఉద్యోగులను విచారణలో భాగస్వాములుగా చేయడాన్ని వ్యతిరేకిస్తూ కొత్త, పాత కాంగ్రెసు పార్టీలు రెండింటి తరపు న్యాయవాదులు తమ అభిప్రాయాలను వెల్లడించిన తర్వాత మేజిస్ట్రేటు కేసు విచారణను వాయిదా వేయడానికి నిర్ణయించారు.

నవంబరు 13 వ తేదీన కొత్త కాంగ్రెసు స్వాధీనం చేసికొన్న ఏడవ కోట్లా ఉత్తరపు ప్రకాశం జంతర్‌మంతర్ రోడ్డు ఆఫీసుకు సీలువేశారు.

శ్రీ కటింగ్ ఈ విచారణలో నవంబరు 29 వ తేదీనుంచి ఆరోజు ఎజెండా వాదనలు వింటారు.

బంగ్లా శరణార్థులకు సమితి సహాయం

314 వేల పౌన్ల ఉన్నిదుప్పట్లు సప్లయి

కలకత్తా నవంబరు 22 — బంగ్లాదేశ్ శరణార్థుల ఉపయోగంకోసం గత వారంలో వాలగు అమెరికన్ విమానాలు దాదాపు 314 వేల పౌన ఉన్ని దుప్పట్లను ఇక్కడికి రవాణా చేశాయి.

240 ఉన్నులు ఉన్ని దుప్పటు, సుమారు 47 టన్నుల మందులు- వీటన్నిటిని ప్రవంతి కిరువంపేమ సంస్థ విరాళంగా యిచ్చింది. అయితు అమెరికా దాదాపు విమానాలు ఇక్కడికి తీసుకొచ్చాయి.

ఫ్రెంచి రెడ్‌క్రాస్ సంస్థ సహాయం

న్యూఢిల్లీ, నవంబర్ 22 — బంగ్లాదేశ్ శరణార్థుల సహాయార్థం ఫ్రెంచి రెడ్‌క్రాస్ సంస్థ 48 టన్నుల పాలపొడి మందులు, దుప్పట్లు విరాళంగా ఇస్తుంది.

ఇందులో 24 టన్నులు రేపు కలకత్తా చేరాయని భావిస్తున్నారు. మిగిలినవి నవంబరు 30 వ తేదీన వస్తాయనుకుంటున్నారు.

1971-72 లో శరణార్థులకు ఆహార ధాన్యాలు

17లక్షలు టన్నులు అవసరమట

న్యూఢిల్లీ, నవంబర్ 22 — వర్తమాన ఆర్థిక సంవత్సరంలో దేశానికి అవసరమైన ఆహార ధాన్యాల ఉత్పత్తిలో ఒక భాగం శరణార్థులకు కావాలని నేడు లోకసభలో మంత్రి శ్రీ షిండే అన్నారు.

1971-72 లో బంగ్లాదేశ్ శరణార్థులకు మొత్తంమీద 17 లక్షల టన్నులు అవసరమని, అయితే, 11 కోట్ల 20 లక్షల టన్నుల మేరకు ఉత్పత్తిరంగంలో అందవని పేర్కొనట్టు వివరించారు.

పోలీసు ట్రక్కు ప్రమాదంలో 31 మందికి గాయాలు

ఔరంగాబాదు, నవంబర్ 22 — మొన్న నగరం పొలిమేరలోవున్న ఎర్‌పెడి వద్ద పోలీసు ట్రక్కు బోల్తాపడగా 31 మంది ప్రత్యేక రాయుల పోలీసులు గాయపడ్డారు. వారిలో ముగ్గురికి తీవ్రమైన గాయాలు తగిలగా అనుమతితో చేర్చారు.

బంగ్లాదేశ్ సమస్య - ప్రధాని విదేశ పర్యటన సాధించింది పూజ్యమేనా?

"నేను విదేశాలలో కలుసుకున్న రాజకీయవేత్తలు సమష్టి కృషివల్ల ఇండియాపై దాడిచేయడం వల్ల ప్రయోజనం వుండదనే భావం పాకిస్తాన్‌కు కలగవచ్చు. వాస్తవ విషయాలను పాకిస్తాను గమనించడానికి ఇంకా కాలాతీతం కాలేదు. మన సమస్యలను ఇతర దేశాలుకాని, నేను సందర్శించిన దేశాలుకాని పరిష్కరించగలవని నేను భావించడం లేదు. వాటిపై ఆందుకోసం ఆధారపడడం కూడా మంచిదికాదు. వారి పానుభూతి, నైతిక, రాజకీయ సమర్థనలకు మనం హర్షిస్తున్నాము. కాని, అసలు బరువును మోయవలసింది మనం. బంగ్లాదేశ్ ప్రజలు మాత్రమే" అని ప్రధాని ఇందిరా గాంధి తన విదేశ పర్యటనపై లోకసభలో ఒక ప్రకటన చేస్తూ పేర్కొన్నారు. దీన్నిబట్టి పరిస్థితి ఆమె పర్యటనకు పూర్వం ఎలావున్నదో పర్యటనానంతరం కూడా అలాగే వున్నదని స్పష్టపడుతున్నది.

ప్రజాస్వామ్యంవల్ల విశ్వాసంగల దేశాలు బంగ్లాదేశ్ సమస్య శాంతియుతంగా పరిష్కారం కావడానికి దోహదం చేయగలవా అన్న విషయాన్ని కనుగొనడం ప్రధాని విదేశ పర్యటన లక్ష్యాలలో ఒకటి. బంగ్లాదేశ్‌లోని ఎన్నికైన ప్రజా ప్రతినిధులతో చర్చల ద్వారా రాజకీయ పరిష్కారానికి రావడమే ఈ సమస్యకు ఉత్తమ పరిష్కార మార్గమని అందరు అంగీకరించినట్లు ప్రధాని ఇందిరా గాంధి స్పష్టం చేశారు. ఈ సమస్యలను ఆమె సంప్రతింపులు జరిపిన ఆ యా దేశాధినేతలు అర్థం చేసుకున్నట్టు స్పష్టమైనది. ఒక సమస్యను అర్థం చేసుకొనడం వేరు; అదనుగుణంగా సమయోచితంగా వ్యవహరించడం వేరు. ఇక్కడే ఆ దేశాలకు, పాకిస్తాన్‌కు వున్న సంబంధాల ప్రశ్న కి వస్తుంది. పాకిస్తాన్ తన విధానాన్ని మార్చుకునేటట్టు చేయగలశక్తి ఈ దేశాలకు వున్నదా? అన్న సమస్య కూడా వస్తుంది.

పాకిస్తాన్‌పై బాగా ప్రభావం వున్న దేశం ఒక్క అమెరికా మాత్రమే. ఇందిరా గాంధి అమెరికానుంచి తిరిగి వస్తుండగానే అమెరికా విదేశాంగ మంత్రి రోజర్స్ ఒక ప్రకటనచేస్తూ ఇండో-పాక్ సంక్షుణ్ణ జరిగితే తాము దూరంగా వుండగలమని ప్రకటించారు. దీనిఅర్థం పాకిస్తాన్ తన చెప్పుచేతలలో లేదని. భారత ఉపఖండంలో సంక్షుణ్ణ బయలుదేరితే, అమెరికా తటస్థంగా వుంటుందనేకదా!

పశ్చిమ జర్మనీ ఛాన్సలర్ శాంతి సాధనదీక్ష వహించినప్పటికీ ఆయన ప్రభావంపాకిస్తాన్ పై వుందదని ఇక్కడి పరిశీలకులు భావిస్తున్నారు. పాకిస్తాన్ ఇలా వ్యవహరించాలి, అలా వ్యవహరించాలి అని ఏ దేశం దానికి చెప్పలేదు. ఇందువల్ల పాకిస్తాన్‌లో అగ్రహారేపాలు మాత్రమే చెలరేగుతాయి దౌర్జన్యాయిలో పాకిస్తాన్‌కు అయా దేశాలు సహాయపడవచ్చు. కాని, అలాంటివి ఇంతకాలంగా దానికి యివ్వడం జరగలేదంటారా? పాకిస్తాన్‌లోని పైవిధ వాయకులు తమ మిత్రుల సహాయాన్ని వినవంతటి మూర్ఖులు కాదా?

ద్విముఖ సమస్య

బంగ్లాదేశ్ సమస్య ద్విముఖమైనది. ఒకటి అక్కడ నుంచి వచ్చిన శరణార్థుల సమస్య. వీరి భారం భరించలేక ఇండియా బాధపడుతున్నది.

న్యూఢిల్లీ లేఖ

రెండవది — ఈ సమస్యకు సంబంధించిన రాజకీయ వ్యవహారం. ఇది పాకిస్తాన్ ప్రభుత్వానికి, బంగ్లాదేశ్ ప్రజలకు సంబంధించినట్టిది. ఈ సమస్యల పట్ల ప్రపంచ రాజ్యాలు నిర్లిప్తత వహించడానికి అనే కారణాలు పేర్కొనబడుతున్నాయి ప్రతిదేశం ఈ సమస్యను తన స్వీయప్రయోజనాల దృష్టినుంచే పరిశీలిస్తున్నవి. కొన్ని దేశాలు మత దృష్టితో చూస్తున్నాయి మరికొన్ని దేశాలు అంతర్జాతీయ అధికార రాజకీయాల దృష్టితో ఈ సమస్యను పరిశీలిస్తున్నాయి తమ దేశంలో వీ వేర్పాటు ధోరణుల వల్ల మరికొన్ని దేశాలు ఈ సమస్య వల్ల మానసిక వహించాయి. బాలాదేశాలు ఇది పాకిస్తాన్ అంతరంగిక సమస్య అని. అందువల్ల తాము జోక్యం కల్పించుకోరాదని నిశ్చయించుకున్నాయి ఏదేమైనా, కొన్ని వాస్తవ విషయాలవల్ల ఈ దేశాలు మిన్నకున్నాయి

పాకిస్తాన్ ప్రభుత్వం తన అమాయక ప్రజలపై బీభత్సకాండ జరిపిన ఫలితంగా బాధితులు నలుగురికి ఇతర దేశాలు ఎందుకు సహాయం చేయాలి? ఇది పాకిస్తాన్ అంతరంగిక వ్యవహారమని ఆ దేశాలు అంటున్నవంటే తన తప్పిదాలకు పాకిస్తానే శిక్ష అనుభవించాలని ఈ దేశాల భావం. ఇదే సరైనది. అందువల్లనే, శరణార్థుల కధి కింద ఇండియాకు ఇతర దేశాలనుంచి చాలా కొద్ది సహాయమే లభించింది. పాకిస్తాన్ పట్టిస్తున్నప్పైతే, ప్రపంచంలోని ఇతర దేశాలు ఎందుకు బాధపడాలి?

తక్కిన ప్రపంచం ఈ దురంతాలు జరుగుతున్న ప్రాంతానికి దూరంగా వున్నందువల్ల వాటికి ఈ సమస్యలోని 'అర్జన్సీ' అర్థంకాదు కాని, పాకిస్తాన్ దుష్ప్రభావాలవల్ల అన్నివిధాల నష్టపడుతున్న ఇండియాకూడా అలాంటి నిర్లిప్తత వహించగలదా? ఎనిమిది మాసాలుపాటు ప్రపంచ రాజ్యాలకు ఈ సమస్యను గురించి నచ్చచెప్పడానికి ప్రయత్నించిన తర్వాత ఇండియా తనసమస్యలను తానేపరిష్కరించుకోవాలన్న నిర్ణయానికి ప్రధాని ఇందిరా గాంధి రావడం జరిగింది.

మరి, భవిష్యత్తులో ఏమి కానున్నది? ఇండియా సైన్యాలు బంగ్లాదేశ్‌కి వచ్చుతాయని, అత్యయిక పరిస్థితి ఎక్కడన జరుగుతుందని, బంగ్లాదేశ్ గుర్తింపు జరుగుతుందని రకరకాల వార్తలు వస్తున్నాయి. ఇవంతా కేవలం దాధ్యతా రహితమైన ఊహాగానమే. ఇండియా తనకు తానుగా కావాలని యుద్ధాన్ని కొనితెచ్చుకోదు. అత్యయిక స్థితిని ప్రకటించినా ఇండియా ఎవో దర్య తీసుకోబోతున్నట్టు అర్థం వస్తుంది. పాకిస్తాన్ దాడి జరిపితేనే అత్యయిక స్థితి వస్తుంది. బంగ్లాదేశ్ స్వాతంత్ర్య పోరాటాన్ని ఆ ప్రజలే నడపాలని మొదటినుంచి ఇండియా ఉద్దేశం.

ఇప్పుడైనా ప్రెసిడెంట్ యాహ్యాఖాన్ తన వైఖరిని మార్చుకునే అవకాశం వున్నదా? 'ఆరోగ్య కారణాలవల్ల, ఆయన గద్దెదిగి, మరొక జనరల్ అధికారంలోకి వచ్చినా ముజిబుర్ రహమాన్ విచారణ జరిగితే పరిస్థితిలో మార్పువస్తుంది, అన్నారు. ఇండియాకుకూడా కొన్ని సమస్యలు పరిష్కారమౌతాయి. కాని, పాకిస్తాన్‌లో అంతటి వివేకం ఇంకా వున్నదా? దేశప్రయోజనాల కంటె పైవిధ వియోగ వ్యక్తిత్వానికి ప్రయోజనాలే అధికమన్నభావం ఎప్పుడు పోతుందో అప్పుడే ఈ సమస్య పరిష్కారమౌతుంది.

—కె. రంగస్వామి

"నా బిడ్డలు పోయినా బంగ్లాదేశ్ నిలబడితే చాలు"

షిల్లాంగ్, నవంబర్ 22 — "నా కుమార్తె బిడ్డలు చనిపోతే మానె. బంగ్లాదేశ్ ఏర్పడితేచాలు అని నిన్న కరీంగంజ్‌కు చెందిన సయ్యద్ వద్ద

ణంలోని తన ఇంటి సమీపాన పాకిస్తాన్ సైన్యం జరిపిన కాల్పులు వందర్భంగా గుర్తు వచ్చినవేనన్నారు ఆ దృశ్యం చూసిన ఒక భారతీయ మాతృమూర్తి వ్యాఖ్యానించింది.

పాక్ గుర్తుపట్టిన మూలంగా ఆమె తుమ్మాలా ఇద్దరు చనిపోయారు. వారిలో ఒకరి వయస్సు 11 సంవత్సరాలు. మరొకరి వయస్సు 13 సంవత్సరాలు.

ఒరిస్సాలో సహాయక కార్యక్రమాలు

పరిశీలనకు ప్రతినిధివర్గం: కొత్త కాంగ్రెసు నిర్ణయం

న్యూఢిల్లీ, నవంబర్ 22 — ఒరిస్సాలో తుపాను బాధితుల సహాయక కార్యక్రమాలను ప్రత్యక్షంగా పరిశీలించడానికి అఖిల భారత కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ ప్రతినిధివర్గాన్ని అక్కడకు పంపించడానికి నేడు నిర్ణయించింది.

తుపానువల్ల కలిగిన నష్టాలను గురించి పార్టీ పార్లమెంటరీ సమావేశం చర్చించి, సహాయ నిధికి ప్రతి కాంగ్రెసు పార్టీ సభ్యుడు ఒక రోజు జీతమివ్వాలని (51 రూపాయలు) ఇవ్వాలని నిర్ణయించారు.

చర్చ పందర్భంలో పలువురు సభ్యులు, కేంద్రం ఇచ్చిన సహాయంతోపాటు సహాయక చర్యలను ఒరిస్సా ప్రభుత్వం పక్షపాత వైఖరితో ఉపయోగిస్తున్నట్టు ఆరోపించారు.

సమావేశం చివరలో అధ్యక్షత వహించిన ఉపరాష్ట్రపతి శ్రీ నిజేష్ హుకర్ణి పార్లమెంటు సభ్యుల ప్రతినిధివర్గాన్ని ఆ రాష్ట్రానికి పంపాలని సూచించారు.

ఒరిస్సా ప్రభుత్వం చర్యలను విమర్శించినవారికి విద్యాశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ డి. పి. యాదవ్, సమాచార శాఖ సేటు మంత్రిణి శ్రీమతి నందినీ సత్పతి, శ్రీ కృష్ణ కాంత్ కూడా వున్నారు.

తెనాలిలో విద్యార్థుల సమ్మె

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తెనాలి, నవంబర్ 22 — విన్నమద్యాహ్నం ఇక్కడి వి. ఎస్. ఆర్ కాలేజీలో జరిగిన ఆంధ్ర, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయాల అడహాక్ కమిటీ సమావేశం తుది నిర్ణయానుసారం నేడు ఇక్కడ వి. ఎస్. ఆర్. కాలేజి, తాలూకా జూనియర్ కాలేజి, జె.సి.జె. ఉమెన్స్ కాలేజీకి చెందిన విద్యార్థులందరు పూర్తిగా సమ్మెచేశారు.

సమ్మె సూచికి సూరుపాళ్ళు విజయవంతమయింది

పాఠకవర్గాలవారు కళాశాలను మూసివేశారు.

"భూకమతాల విధానంలో ఎట్టి వత్తిడికి లొంగబోము"

లోకసభలో కమ్యూనిస్టు సభ్యుని ఆరోపణపై మంత్రి శ్రీ షిండే స్పష్టీకరణ

న్యూఢిల్లీ, నవంబర్ 22 — భూకమతాల గరిష్ఠ పరిమితిని తన విధానాలు అమలు చేయడంలో ప్రభుత్వం పార్టీ పరంగా మహారాష్ట్రలోని పాలక పక్షంతో సహా ఎవరి వత్తిడికి లొంగబోదని వ్యవసాయ శాఖ సేటు మంత్రి శ్రీ ఎ. పి. షిండే నేడు లోకసభ ప్రకటించారు.

శ్రీ బోగేంద్ర ఝా అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ భూములకు గరిష్ఠ పరిమితి నిర్ణయించడం బీహార్ ప్రభుత్వం చేసిన పట్టబద్ధమైన ప్రతిపాదనలో కేంద్రం స్థానంగా ఏకీభవించినట్టు చెప్పారు.

ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా కొత్త పరిమితుల చట్టం చేయడానికి కేంద్రానికి అన్ని శక్తులున్నవని కూడా శ్రీ షిండే అన్నారు.

భూములకు గరిష్ఠ పరిమితి నిర్ణయించడానికి ఒక వ్యక్తినే ప్రమాణంగా నిర్ణయించాలని ప్రభుత్వం అఖిలభారత స్థాయిలో నిర్ణయం చేసినా రాష్ట్రపతి అహమ్మదాబాద్ పంపిన ముసాయిదా అడ్డిషన్స్‌లో కుటుంబాన్ని ప్రమాణం తీసుకున్నట్టు చెప్పారు.

కొత్త చట్టాలవల్ల 1970 వ సంవత్సరం బీహార్ భూసంస్కరణల (సవరణ) చట్టాన్ని కేంద్రం తిప్పి పంపించిన్న అరోపణను వ్యవసాయశాఖ స్టేట్ మంత్రి ఖండించారు.

కమ్యూనిస్టు సభ్యుడు అలా ఆరోపించారు.

సవరణల నిర్ణయాల వ్యక్తిగతంగా వున్న భూములను స్వాధీనం చేసుకొనవచ్చునని అన్నారు.

ఆ విధంలో న్యాయబద్ధ సంబంధమైన, రాజ్యాంగ సమస్యలు వున్నాయని, అందువల్లనే కేంద్రం తిప్పి పంపించడం జరిగిందని అన్నారు.

రైతులకు స్వల్పకాలిక ఋణాలు

ప్రణాళిక కడపటి భాగం వన్నకాదు రైతులకు స్వల్ప ఋణాలు కొనుగోలు అభివృద్ధికి ప్రభుత్వాలకి గల వనరుల మధ్య అంతరం వుండడంవల్ల వారికి స్వల్పకాలిక ఋణాలు మంజూరు చేయడంలో ప్రాధాన్యత ఏర్పడడం జరుగుతుందని శ్రీ షిండే నేడు లోకసభలో అన్నారు.

భూకమతాలపట్ల మహారాష్ట్ర వైఖరి

కేంద్ర మంత్రి విమర్శ

పూనా, నవంబర్ 22 — రాష్ట్రంలో భూకమతాల గరిష్ఠ పరిమితిని తగ్గించు జారీచేయవలసిన ఆర్డినెన్సు గురించి ముందుగానే మహారాష్ట్ర మంత్రివర్గం ప్రకటించడం చాలా 'వింతగా' వున్నదని కేంద్ర ప్రణాళికా శాఖ సేటుమంత్రి శ్రీ మోహన్ ధారియా నిన్న వ్యాఖ్యానించారు.

ఆర్డినెన్సు జారీచేయబోయేముందు తన నిర్ణయానికి ప్రభుత్వం ప్రచారం ఇవ్వడం "అసమంజసం" అని, ఆర్డినెన్సు ప్రయోజనాన్ని భంగపర్చడం కాగలదని ఆయన నిన్న ఇక్కడ ఒక విలేకరుల సమావేశంలో ప్రకటించారు.

కొంత గందరగోళాన్ని సృష్టించడంతో పాటు కుటుంబం ప్రమాణంగా ప్రభుత్వం గరిష్ఠ పరిమితి తగ్గించడంవల్ల రాష్ట్రంలో కోర్టు తీర్పులు జరుగుతాయి చేయడానికి అవకాశం లభించిందని మంత్రి శ్రీ మోహన్ ధారియా అన్నారు.

పాక్ అధ్యక్షుడే ప్రధాని కూడా

జాతీయ శాసనసభ నూతన రాజ్యాంగం ఆమోదించేవరకు

న్యూఢిల్లీ, నవంబర్ 22 — నూతన రాజ్యాంగం ఏర్పాటు ప్రకారం పాకిస్తాన్ శాశ్వతమైన ప్రభుత్వంలో ప్రెసిడెంట్ యాహ్యాఖానే ప్రధానమంత్రి పదవిని కూడా నిర్వహించనున్నట్టు లాహోర్ నుంచి వెలువడే "నవాయ్-వక్త్" పత్రిక వ్రాసింది.

నూతన జాతీయ శాసనసభ నూతన రాజ్యాంగం ఆమోదించేవరకు ఈ ఏర్పాటు కొనసాగుతుంది చెప్పింది.

జాతీయ ప్రభుత్వంలో చేరగోరే అన్ని పార్టీల ప్రతినిధులతో ప్రభుత్వం ఏర్పాటు కాగలదని పత్రిక వ్రాసింది

డిసెంబర్‌లో జాతీయ శాసనసభ సమావేశం కానున్నది. అదే సమయానికి శాశ్వతమైన ప్రభుత్వం కూడా ఏర్పడవచ్చు.

డిసెంబర్ మూడవ వారానికి అధ్యక్ష పదవీదారులు తమపదవులనుంచి వైదొలగగలరని మరొక పత్రిక వ్రాసింది.

నూతన రాజ్యాంగం తయారుచేస్తున్న అధ్యక్షుడు టిక్కా పదవీదారుడైన ఎ. వి. కోర్నీలియస్ రిటైర్ అవుతారు పోతే. ఇతర పదవీదారులైన ఎం. ఎం. అహ్మద్, ఎం ఎస్. నూరీ తమ పాత పోస్టు అధికార పదవులకు వెడతారు.

కలకత్తాలో పత్రికలు అమ్మేవారి సమ్మె

8వ రోజు కూడా కొనసాగింపు

కలకత్తా, నవంబర్ 22 — సమారు రెండు వేల మంది పత్రికలు అమ్మేవారు నిరవధికంగా సమ్మె ప్రారంభించడంవల్ల ఎనిమిదవ రోజు నేడు కూడా కలకత్తా రాష్ట్రంలోని ఎక్కువ ప్రాంతాలకు పత్రికలు అందలేదు.

గత 15 వ తేదీ నుంచి పత్రికల ధరలు పెంచినందుకు నిరసనగా వారు సమ్మె చేస్తున్నారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చే పత్రికలను కూడా వారు బాయికాట్ చేస్తున్నారు.

ఖుల్నా జిల్లా దెభట్టా ప్రాంతానికి విముక్తి

బ్రహ్మాండమైన ఆయుధబలంతో ముక్తివాహిని గెరిల్లాల పురోగమనం

కృష్ణనగర్, నవంబర్ 22 — పాకిస్తాన్ సైన్యం తో ఖుల్నా జిల్లా దెభట్టా ప్రాంతంలో భీషణమైన పోరాటం జరిగిన అనంతరం ముక్తివాహిని సైనికులు విన్న ఆ ప్రాంతాన్ని విముక్తిచేశారు

ముక్తివాహిని గెరిల్లాలు సాహసోపేతమైనవారు. ఖుల్నాలో యుద్ధతంత్ర రీత్యా అత్యంతకీలకమైన రేవు పట్టణం వైపుకు విన్న శాత్రవుడ పురోగమిస్తున్నారు.

పరిహద్దుల ఆవల ముక్తివాహిని ప్రధాన కార్యాలయం నుంచి అందిన వార్తల ప్రకారం దెభట్టా ప్రాంతాన్ని విముక్తి చేయడంలో ముక్తివాహిని మూడు అంగుళాల పరిమాణంగల 500 మోర్టారు తూటాలు, 0.303 తుపాకులకు అవసరమైన ఎదివేల తూటాలు, ఏడు రాకెట్ విధ్వంసక పరికరాలు, బాంబులు, బాంబు ప్రయోగానికి అవకరించే రాకెటు దొరికినట్టు కూడా తెలుస్తున్నది.

పాకిస్తాన్ సైన్యం ని జలాబ్ సైనికుని బైదిగా ముక్తివాహిని గెరిల్లాలు పట్టుకొన్నారు.

కుష్టియా జిల్లాలో ముక్తివాహిని సైనికులు ఇదివరకే విముక్తి గావించబడిన ప్రాంతాలనుంచి పురోగమిస్తున్నాయి విముక్తి గావించబడిన ప్రాంతాలనుంచి తుపాకులు కాల్చితే అక్కడనుంచి 12 కిలోమీటర్ల దూరం వరకు వెళ్ళగల తూటాలను కాల్చుతూ పురోగమిస్తున్నది

ముక్తివాహిని 25 పౌనులు బరువుగల తూటాలను గెరిల్లాలు వాడుతున్నారు. ఇంత శక్తివంతమైన తూటాలను వాడడంవల్ల టామి ప్రకంపనలు కృష్ణనగర్‌లో కూడానే కలిగినవి

యుద్ధభూమికి కృష్ణనగర్ చాలా దూరంలో వున్నది.

చేగంగ నుంచి పాకిస్తాన్ సైనికుల ఉపసంహరణ

ముజిబ్‌నగర్, నవంబర్ 22 — జెస్సోర్ జిల్లా చేగంగలో వున్న ముక్తివాహిని సైనికులతో హోరాహోరీ పోరాటం జరిగిన అనంతరం పాకిస్తాన్ సైనికులు అక్కడ నుంచి ఉపసంహరించుకున్నారు.

బంగ్లాదేశ్ సైనిక కార్యాలయంనుంచి ఇక్కడికిఅందుతున్న వార్తల ప్రకారం ముక్తివాహిని మహేశ్‌పూర్ ప్రాంతాన్ని పాకిస్తాన్ సైనికులనుంచి విముక్తి గావించినట్టు తెలుస్తుంది

యాహ్యాఖాన్ కుయుక్తులు: బంగ్లాదేశ్ ప్రధాని విమర్శ

బంగ్లాదేశ్ సంక్షోభాన్ని ఇండియా-పాకిస్తాన్‌ల సమస్యగా కొంతకాలంలో అభివర్ణిస్తూ భయంతో కంగారుతో యాహ్యాఖాన్ ప్రపంచ దేశాలను గజిబిజి చేస్తున్నారని బంగ్లాదేశ్ ప్రధాని తాజుద్దీన్ అహమ్మద్ ఆరోపించారు.

"శత్రువుకు రోజులు దగ్గరపడ్డాయని తెలుసు కనుక మనం శత్రువులను ఇదివరకు ఎన్నడూలేనంత శక్తితో తిప్పగలేనట దెబ్బతీయాలి" అని ఎల్లిమ సంగంలో ఈద్ పండుగ సందర్భంగా స్వాతంత్ర్యయోధుల సమావేశంలో అన్నారు.

"మనం హితులు, పశ్చిహితులనుంచి విడివడిపోయిన బాధాకరమైన జ్ఞాపకాన్ని ఈద్ పండుగ జ్ఞప్తికితీసుకువస్తున్నది. పండుగకు, స్వాతికి తగిన రోజు కాదిది. దాన్యం మంచి దేశాన్ని విముక్తి గావించడానికి మనం పరిపక్వత చక్కగను కూడా త్యాగం చేయవలసిన ఈ సందర్భం అదేశిస్తున్నది.

పాకిస్తాన్‌కు విపరీత నష్టం

కృష్ణనగర్, నవంబర్ 22 — కుష్టియా, జెస్సోర్ రంగాలలో ముక్తివాహిని కమాండోలు విన్న పాకిస్తాన్ సైన్యానికి విపరీత నష్టాలు కలుగజేశాయి.

సైనిక నష్టం, ట్యాంకుల నష్టం, విమానాల నష్టం విపరీతంగా జరిగినవి. ఈ రెండు వారాలలోను పాకిస్తాన్ ఎంతమంది సైనికులను ఎన్ని ట్యాంకులను, ఎన్ని కాంబెట్ విమానాలను ఉపయోగించింది అన్నదు తెలియడం లేదు.

ధాకా రాజ్యాలలో నలుగురి దుర్మరణం

ధాకా, నవంబర్ 22 — కడచిన వారాంతంలో ధాకాలో జరిగిన కాల్పుల సంఘటనలో నలుగురు మరణించినట్టు, ఎనిమిది మంది గాయపడినట్టు తెలుస్తున్నది.

జీవవాక్కు

ఎయిడెడ్ సిబ్బందికి హెచ్. ఆర్. ఎ. వర్

పశ్చిమాసియా సమస్య

"అమెరికాద్వారా శాంతి సాధన కృషికి స్వస్తి"

పోరాటానికే తాము నిశ్చయించుకున్నట్టు ఈజిప్టు ప్రెసిడెంట్ అన్వర్ సాదత్ ప్రకటన

కయిరో, నవంబర్ 22—

పశ్చిమాసియా సమస్యకు శాంతియుత పరిష్కారం సాధించేందుకు అమెరికాతో ఇంతవరకు ఏర్పాటు చేసుకున్న సంబంధాలన్నీ తెగిపోయినవని, ఇక ఈజిప్టుకు యుద్ధం తప్ప మరొక మార్గం లేదని ప్రెసిడెంట్ అన్వర్ సాదత్ విన్న ప్రకటించారు.

నియోజకవర్గ స్థానపరంగా ఆఫీసర్ల సమక్షంలో మాట్లాడుతూ సాదత్ ఈ విషయం తెలిపాడు.

శాంతియుత పరిష్కారం గురించి పెట్టుకున్న ఆశలన్నీ అడుగంటాయని, "దేశం పూర్తిగా గౌరవ ప్రపత్తులను నిలబెట్టుకునేందుకు మనకు మిగిలింది పోరాటంతప్ప మరొకటి లేదు"ని ఆయన ఉద్బోధించారు.

పోరాడేందుకే ఈజిప్టు నిర్ణయించుకున్నదని ఆయన స్పష్టం చేశారు.

సాదత్ అంతకుముందు రెండు రోజులు మాస్కో కాబోయే పోడవున్నున్న సేనాని వహాబ్ గిడిపాడు.

రానున్న పోరాటంలో బృహత్తర పాత్ర నిర్వహించాలని, సైన్యం సామర్థ్యంపైన దేశ ప్రజలు ఆధారపడి వున్నారని సాదత్ ఆఫీసర్లతో అన్నాడు.

పశ్చిమాసియా పరిస్థితి గురించిన వాస్తవాలను అర్థం చేసుకోనేటట్లు చేయడానికి కొన్ని ఇంతకాలం అమెరికా, తదితర దేశాలతో సంబంధాలు పెట్టుకొంది. ఆ దేశాల సమస్యలు వివరించి చెప్పినదని సాదత్ చెప్పాడు.

కాని "ఇంతకాలము అమెరికా తప్పించుకు తిరుగుతున్నదా"ని ఆయన అరా పశ్నించాడు.

"ఇజ్రాయెల్‌కు మద్దతు ఇస్తున్న దేశంగా అమెరికా ముందే తన వైఖరిని నిర్ణయించుకున్నది. కాని తన వైఖరిని ఆ మైత్రి కాస్త ప్రకటించాలని ప్రకటించాలని మేము కోరుతున్నాం" అని సాదత్ తెలిపాడు.

శాంతియుత పరిష్కారానికి మార్గాన్వేషణ దశలోనే అయినా అమెరికా ఇజ్రాయెల్ విదేశాంగమంత్రి అబ్బా ఇబన్ కన్న వ్యాఖ్యానించాడు.

సాదత్ ప్రసంగంపై వ్యాఖ్యానించవలసిందిగా విలేకరులు కోరగా ఆయన పై విధంగా చెప్పాడు.

పశ్చిమాసియా సంక్షోభం పరిష్కారం వల్ల సాదత్ ఆగౌరవంగా వ్యవహరిస్తున్నారని ఇబన్ అన్నాడు.

సాదత్ మాటలు. రాజకీయ వత్తిడితో నిండిన వైఖరి బెదిరింపులుగా వున్నాయని. ఇజ్రాయెల్ ఈ విషయం తీవ్రంగా భావించవలసి వుందని ఇబన్ అన్నాడు.

అయితే ఇజ్రాయెల్ మాత్రం వైఖరి బెదిరింపులకుగాని, రాజకీయ వత్తిడికాని లొంగబోదని ఆయన అన్నాడు.

డెలీ లక్ష్యాలు సాధించిపెట్టేందుకు అన్ని రకాల పద్ధతులు అనుసరించేశాక చేరినదని సాదత్ ఆరోపించాడు.

"మీపై మాకు విశ్వాసం లేదని నేను అమెరికాకు చెప్పాను. శాంతిసాధనకోసం అమెరికాతో పెట్టుకున్న సంబంధాలను మనం త్రెంచివేసుకున్నాం" అని ఆయన అన్నాడు.

ఇజ్రాయెల్ వ్యాఖ్య

జెరూసలెమ్ నవంబర్ 22— శాంతియుత పరిష్కారానికి విరాళిస్తూ, బెదిరింపులు కొనసాగించడంద్వారా ఈజిప్టు ప్రెసిడెంట్ సాదత్ సాధించగలిగిందేమీ లేదని, తన దేశానికి నష్టమను, పశ్చిమాసియాకు అశాంతిని ఆయన సాధించగలరని ఇజ్రాయెల్ విదేశాంగమంత్రి అబ్బా ఇబన్ కన్న వ్యాఖ్యానించాడు.

నాడియా, జల్పాయ్‌గురి జిల్లాలలోని బంగ్లాదేశ్ శరణార్థుల శిబిరాలను రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి పరిశీలించినప్పటి దృశ్యం

ఇండియాలో చెక్ కొత్త రాయబారి

రాష్ట్రపతికి ఢిల్లీలో నియామక పత్రాల సమర్పణ

న్యూఢిల్లీ, నవంబర్ 22—ఇండియాలో కొత్తగా నియమించబడిన చెకోస్లోవాకియా రాయబారి డాక్టర్ జెనిక్ట్రిక్ తమ నియామక పత్రాలను నేటి ఉదయం రాష్ట్రపతి భవనంలో రాష్ట్రపతి శ్రీ గిరికి సమర్పించారు.

నియామక పత్రాలను సమర్పిస్తూ పరస్పర గౌరవం, సహృద్భావం ప్రాతిపదికలపై ఉభయ దేశాల ప్రజల మధ్య మైత్రీ సంబంధాలు, అవగాహన ఏర్పడిరాయని రాయబారి అన్నారు.

రాయబారి ట్రిక్‌కు రాష్ట్రపతి శ్రీ గిరి స్వాగతం చెబుతూ, ఉభయ దేశాల శ్రేయస్సుకు మొత్తం ప్రపంచ ప్రయోజనాలకోసమే ముందు రెండు దేశాల మధ్య సహకారం కొనసాగగలదన్న ఆకాంక్షను వ్యక్తం చేశారు.

కేరళ ప్రభుత్వం ఔషధ పారిశ్రామికులకు రక్షణ విధేయిమిత్తం వ్యవస్థకారికపు పునర్నిర్మాణ తరగతులను ఏర్పాటుచేసే విషయమై ఆలోచిస్తున్నట్టు కొచ్చిన వార్త.

యూనివర్శిటీ పరీక్షల విధానంలో సంస్కరణలు

లోకసభలో పలువురు సభ్యుల సూచన

న్యూఢిల్లీ, నవంబర్ 22—

యూనివర్శిటీల పరీక్ష పద్ధతిలో తీవ్రమైన సంస్కరణలు జరగాలని లోకసభలో పలువురు సభ్యులు కోరారు.

ప్రస్తుతం పరీక్షల పద్ధతిలో విద్యార్థి జ్ఞానశక్తి పరీక్షకు మాత్రమే ప్రాధాన్యమిస్తున్నారని అలాకాక సంవత్సరం అంతా విద్యార్థుల ప్రతిభకు విలువకట్టే సమగ్ర విధానం అవసరమని వీరు సూచించారు.

యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ వార్షిక నివేదికపై నేడు తిరిగి ప్రారంభమైన చర్చలో పాల్గొంటూ వీరు ఈ సూచన చేశారు.

పరీక్షల పద్ధతిపై సైన్ భాషలర్ల సమావేశంలో నిపుణుల అభిప్రాయాలకు ఎందుకు చర్యలు గైకొనలేదని మహారాష్ట్ర పోషిస్తున్న సభ్యుడు శ్రీ మధు దండావతే కోరారు. ఈ విపత్తులను విద్యార్థి ప్రతిభ తెలుపుటకు కూడా అమోదించారని, వాటి అమలు వల్ల యూనివర్శిటీలు ఎందుకు పైమెట్టుకు చూపుతున్నాయో తెలియదని ఆయన అన్నారు.

ఇంగ్లీష్ లేదా హిందీలో విద్యాబోధన

యూనివర్శిటీ స్థాయిలో ఇంగ్లీష్, లేదా హిందీ బోధనా భాష చేయాలని ఆయన సూచించారు.

ప్రాంతీయ భాషలను అభివృద్ధి పరచకుంటే, ఆ భాషలో విద్యాబోధన ప్రారంభించడం ప్రమాదకరమైన స్థితి అని ఆయన అన్నారు

లేబరేటరీ, ఇతర సౌకర్యాలను ఆర్థిక తనిఖీ ద్వారా పరీక్షించి కాలేజీలకు గుర్తింపు నివ్వాలని ఆయన అన్నారు.

ప్రస్తుతం విద్యా ప్రమాణాల పతనానికి మూల కారణాలను దర్యాప్తు జరిపించాలని శ్రీ ఎస్ ఎమ్ గాడ్‌ఫ్రే సూచించారు.

యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్‌కు కేటాయించిన 24 కోట్ల రూపాయలను, ఇంకా ఎక్కువగా కేటాయించాలని అధికార కాంగ్రెస్ సభ్యుడు శ్రీ మహావీర్ పేర్కొన్నారు.

ఉన్నత విద్యను జాతీయాభివృద్ధితో అనుసంధానించడం అవసరమని శ్రీ ఎస్. సి. వర్మార్ సూచించారు.

జనపనార వస్తువుల ఎగుమతి సమస్య

రాజ్యసభలో విదేశీ వాణిజ్యం మంత్రి శ్రీ మిశ్రా వివరణ

న్యూఢిల్లీ, నవంబరు 22— జనపనార వస్తువుల ఎగుమతి విషయంలో యూరప్ సమష్టి మార్కెటు మరింత సమర్థవంతమైనదిగా అవలంబించగలదని ఇండియా భావిస్తున్నట్టు విదేశీ వాణిజ్యం మంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా రాజ్యసభలో చెప్పారు.

గత సంవత్సరం ఇండియా కంటె పాకిస్తాన్‌కు మరింత అనుకూలమైనదిగా తన తరఫున ఆయన శ్రీ ఠక్కాను ప్రశ్నకు జవాబుగా చెప్పారు.

"అంతకుముందు కాంతాపక్ష ప్రశ్నకు జవాబిస్తూ ఇండియా, యూరప్ కామన్ మార్కెట్ ప్రతినిధులతో సమన్వయ కమిషన్‌ను ఇంకా ఏర్పాటుచేయలేదని ఆయన చెప్పారు.

వరంగల్‌లో నీటి సరఫరాకు అంతరాయం

గొట్టపు బావులలో పూడికవల్ల

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

వరంగల్, నవంబరు 22— మార్చి నెలలో వరంగల్ పట్టణంలో నీటి ఎద్దడి ఏర్పడిన సందర్భంలో కొన్ని గొట్టపు బావులలో చిన్న రాళ్ళు, దుమ్ము పేరుకుపోయింది.

ప్రస్తుత పరిస్థితులలో వర్షాలు లేక పోవడంతో, భూమిపొర చెడువుమంచి నీరు అందకపోవడంతో గొట్టపు బావుల మరమ్మత్తు ప్రారంభించారు.

మొత్తం 29 గొట్టపు బావులు పని చేయడంలేదు. 14 బావులనుంచి మాత్రమే నీటి సరఫరా జరుగుతున్నది.

నవంబర్ 25 నుంచి వరంగల్ పట్టణంలో ఒకసారి మాత్రమే నీటి సరఫరా చేస్తారని మున్సిపల్ చైర్మన్ శ్రీ పి. ఉమారెడ్డి చెప్పారు. రమ్మపాగారం చెరువులో నీరు తగినంత లేకపోవడంతో రోజూ ఉదయం నాలుగుగంటల మాత్రమే నీటి సరఫరా జరుగుతుందని ఆయన చెప్పారు.

గురునాథరావు వివరణ

(1 వ పేజీ తరువాయి)

రవాణా చేస్తున్న 28 వేల బస్తాల బియ్యంలో గూడ్స్ రైలును కిరూబాల దిలిపివేసిన ఉదంతం పొరపాటున తెలిసినదే. పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన కొందరు మిల్లర్లు దొంగిలించిన బియ్యం రవాణాకు పర్మిట్లు తీసుకుని మంచిబియ్యం ఎగుమతిచేస్తూ వుండగా కిరూబాలవాడు పట్టివేశారు.

ఈ బియ్యం అప్పుకు నెల్లూరుజిల్లా అధికారికి నివేదికపంపగా, మిల్లర్లు హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను హైకోర్టు గతనెలలో కొట్టివేసినది.

అప్పు ఉత్తర్వులకు జారీ చేసిన జిల్లా రెవిన్యూ అధికారి కొంత సౌకర్యంతో వ్యవహరించి 4578 బస్తాల బియ్యం మిల్లర్లకు తిరిగి ఇవ్వడానికి ఉత్తర్వు చేశారని, ఈ విషయం న్యాయశాఖ అధికారులు పరిశీలిస్తున్నారని, తగిన చర్యలను తీసుకుంటారని ఆయన చెప్పారు.

ఈ సందర్భంగా నవీన చేసిన కేంద్ర దర్యాప్తు జరుగుతున్నదని కేసులో నాలుగు వందలమంది నిందితులు వున్నారని ఆయన అన్నారు.

అదృష్టం వల్లనే ముఖ్యమంత్రి పదవి

శ్రీ నరసింహారావు వ్యాఖ్య

అనంతపురం, నవంబర్ 21— తాను రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎన్నిక కావడం పూర్తిగా అదృష్టం వల్లనే నని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ పి. నరసింహారావు చెప్పారు.

గత రాత్రి ఇక్కడ ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ తాను ముఖ్యమంత్రి కావడానికి పార్టీ లెజిస్లేచర్పై వలుకుబడి వినియోగించడం వాటిలో ముఠాలు ఏర్పాటు చేయడం వంటి విధానాలను అవలంబించలేదని ఆయన అన్నారు.

కీళ్ళ నొప్పులకు కొత్తరకం వైద్యం

మద్రాసు, నవంబర్ 21— కీళ్ళ నొప్పులు పోగొట్టడంలో డాక్టర్లు విసలమైనచోట్ల బాధితులకు రాగి కంకణాలు అద్భుతంగా నివారణ కలిగిస్తున్నట్టు తెలుస్తున్నది.

ఆ విశ్వాసం కలగడంతో మద్రాసు నగరంలో వి శ్రీ, పురుషులు రాగి తీగను కొని తమ మణికట్టు చుట్టూ కట్టుకోవడంతో ఆభరణాలలో రాగి కంకణాలకు గిరాకీ పెరిగింది.

రాగి కంకణం పెట్టుకొన్న డాక్టరు ఒకరు వైద్య విధానానికి లొంగని కొన్ని కీళ్ల నొప్పులు రాగి శరీరానికి తగలడం వల్ల పోతున్నాయని చెప్పారు.

కీళ్ళ నొప్పులకు ఆప్పత్రిలో మూడు నెలలు పైగా వైద్యం చేయించుకున్నప్పటికీ తనకు నొప్పులు పోలేదని, విదేశీ స్నేహితుని సలహాపై రాగి కంకణం తగిలించుకున్న తరువాత తనకు నొప్పులు తగ్గాయని అంతర్జాతీయ విమానయాన సంస్థకు చెందిన ఉన్నతాధికారి ఒకరు చెప్పారు ఈ రాగి కంకణం ఇంగ్లండ్‌లో ప్రసిద్ధి చెందినదని, ప్రముఖ ఆభరణాల దుకాణం అందులో ప్రత్యేకత సాధించినదని ఆయన చెప్పారు.

ఆ కంకణాన్ని ఒకటి, రెండురోజులు తొలగించిన, పాతనొప్పులు అయినవడతాయని ఆ అధికారి చెప్పారు.

కీళ్ళనొప్పులకు మానవ శరీరంలో వున్న విద్యుత్శక్తి ప్రధానకారణమని, రాగి తగలడంతో అది తటస్థం అవుతుందని రాగి కంకణాలు ధరిస్తున్నవారు చెబుతున్నారు.

అనేకమంది స్త్రీలు బంగారు గాజులు బదులు రాగి గాజులు ధరించడానికి మొగ్గు పడుతున్నారు.

ఎగుమతుల పెంపుదలకు ప్రభుత్వం చర్యలు

వాణిజ్య సలహా మండలిలో కేంద్ర మంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా ప్రకటన

న్యూఢిల్లీ, నవంబర్ 21—

ఇటీవల అంతర్జాతీయ ద్రవ్య సంక్షోభంవల్ల విదేశ వాణిజ్యంలో ఎదురైన సవాల్‌ను ఎదుర్కొనడానికి అనేక చర్యలను విదేశీ వాణిజ్య శాఖ మంత్రి శ్రీ ఎల్.ఎన్. మిశ్రా నేడు ప్రకటించారు.

వర్ధమాన దేశాలనుంచి దిగుమతి చేసుకొనే వాటిపై ఏర్పాటులు విధించడంద్వారా అమెరికా, బ్రిటన్ వంటి కొన్ని సంపన్న దేశాలు తీసుకొన్న చర్యలవల్ల కూడా ఈ సవాల్ ఎదురైనదని ఆయన చెప్పారు.

ఎగుమతులు ఇతర దేశాలకు మళ్ళించడం, దిగుమతి అవసరాలను తీర్చుకోడానికి వనరులు సమీకరించుకోవడం, పోటీపడ్డ దేశాలతోను, ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాలతో వాణిజ్యం ఎక్కువ చేసుకోవడంవంటి చర్యలు అందులో వున్నాయి.

కేంద్ర వాణిజ్య సలహామండలి సమావేశంలో శ్రీ మిశ్రా ఈ చర్యలను ప్రకటించారు. ఎన్. మాడ్యూ విలువలను తిరిగి నిర్ణయించడంవల్ల ఏర్పడిన సూతన అవకాశాలను పూర్తిగా ఉపయోగించుకోవడం ప్రధానత్వం ఉద్దేశమని ఆయన వివరించారు.

అంతర్జాతీయ ద్రవ్య సంక్షోభంవల్ల ఏర్పడిన సమస్యలకు ప్రభుత్వం రిజర్వ్‌బ్యాంకి సహకారంతో నిర్మాణాత్మకమైన పరిష్కారం సాధించగలదని ఆయన చెప్పారు.

ఉక్కు పన్నులకు సంబంధించి, దేశీయ వనరుల నుంచి ఒకే దశలో ఉక్కు మండలాలు చేయడం సాధ్యమా అన్న విషయం పరిశీలిస్తున్నారని ఆయన చెప్పారు.

ఎగుమతుల హెచ్చింపుకు సంప్రదాయకంకాని పద్ధతులకుకూడా తాను వెనుకాడబోనని ఆయన అన్నారు. నమోదు అయిన ఎగుమతి సంస్థలకు సంపూర్ణ సహాయం అందించాలని నిర్ణయించినట్టు కూడా ఆయన చెప్పారు.

కేంద్ర సలహా సంఘం సమావేశంలో అంతర్జాతీయ ద్రవ్య సంక్షోభం దృష్ట్యా గైకొన్న దిగుమతి టారిఫ్స్, వాణిజ్య ఆంక్షలు గురించి చర్చలు జరిపారు.

దిగుమతులపై అమెరికా వర్తాన్ని విధించడంవల్ల విదేశ వాణిజ్యం మంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా ఆందోళనలో పాలు భాగం పంచుకున్నారు.

మారుతున్న ప్రపంచ పరిస్థితులలో ఇండియా సహాయం మీదకంటె, వాణిజ్యంపై ఎక్కువగా ఆధారపడాలని ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు శ్రీ కె.ఎన్. మోడీ చెప్పారు.

దేశంలో పుష్కలంగా పంటలు

ప్రధాని ఇందిరా గాంధి వివరణ

ధారోయ్ (గుజరాత్), నవంబర్ 21— పెక్కు రాష్ట్రాలలో వరదలు, దుర్భిక్షంవంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పటికీ ఈ ఏడాది పంట దిగుబడి మునుపెన్నడు లేనంతగా వుండగలదని ప్రధాని ఇందిరా గాంధి చెప్పారు.

సబర్మతి నదిపై బహుళార్థ సాధక ప్రాజెక్టుకు శంకుస్థాపన చేస్తూ దేశంలో అందరికి సరఫరా చేయడానికి తగినంత ఆహార పదార్థాలు దేశంలో కలవని, అంతే కాకుండా తగినన్ని నిల్వలు కూడా కలవని శ్రీమతి గాంధి పేర్కొన్నారు.

కేరళ ప్రజా సోషలిస్టు పార్టీ

మంత్రి శ్రీ బాలకృష్ణన్ వివరణ

త్రివేండ్రం, నవంబర్ 21— కేరళలో తన నాయకత్వాన వున్నదే పి. ఎస్. పి. పార్టీ అని, శ్రీ అట్టింగల్ గోపాలన్కే నాయకత్వాన వున్న పార్టీ దిన్న మైనారిటీ గ్రూపు మాత్రమేనని, పి. ఎస్. పి. మంత్రి శ్రీ ఎస్. కె. బాలకృష్ణన్ విన్న ఇక్కడ విలేకరులకు తెలియజేశారు.

మంత్రివర్గానికి అట్టింగల్ గ్రూపు పనుర్నను ఉపసంహరించుకున్నప్పటికీ మంత్రి వర్గంపై దాని ప్రభావం వుండదని ఆయన చెప్పారు.

ఏకోపరంగా మంత్రివదవిలో వుండాలని తాను భావించడంలేదని. మా శాఖలోపల తాను పోరాడుతున్నానని. మంత్రిగా పార్టీ తనను ఎన్నిక చేసిందని. తనను తొలగించడానికి స్వార్థపరులు చేసే ప్రయత్నాలను తాను ప్రతిఘటిస్తానని శ్రీ బాలకృష్ణన్ చెప్పారు.

50 అసెంబ్లీ స్థానాలకు యాదవ అభ్యర్థుల పోటీ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 22— రాష్ట్ర శాసనసభకు జరిగే ఎన్నికలలో మొత్తం 50 స్థానాలకు యాదవ అభ్యర్థులను నిలబెట్టాలని ఆంధ్రప్రదేశ్ యాదవ మహాసభ కార్యవర్గం నిన్న ఇక్కడ సమావేశమై నిర్ణయించింది.

యాదవులు తరతరాల వెనుకబడిన వర్గాలకు 50 శాతం స్థానాలకు అధికార కాంగ్రెసు టికెట్లు నివ్వాలని కోరుతూ ఒక తీర్మానం కూడా ఆమోదించింది.

యాదవ మహాసభ అధ్యక్షుడు డాక్టర్ జి వెంకట రత్నం యాదవ్ కార్యవర్గ సమావేశానికి అధ్యక్షత వహించారు.

'చెరకుధరక్వింటాల్ పదికి పెంచాలి'

చక్కెర ఫ్యాక్టరీల వారికి శ్రీ వై. వి. కృష్ణారావు విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 22— చక్కెర పరిశ్రమవల్ల బెల్లం ఇంకా సారి ఉత్పత్తిదారులు అధికధర ఇచ్చేందుకు సిద్ధ పడడం వల్ల చక్కెరమిలువాడుకూడా క్వింటాలుకు పది రూపాయలు పెంచడం న్యాయమని కాన మండలి అధ్యక్షుడు రాష్ట్ర ఆహార మంత్రి అధ్యక్షులు శ్రీ వై.వి. కృష్ణారావు వేరొక ప్రకటన చేశారు.

భారత చక్కెర మిల్లుల సంఘం చెరకు ధర క్వింటాలుకు తొమ్మిది రూపాయలు పెంచేందుకు గైకొన్న నిర్ణయం పట్ల శ్రీ వై.వి. కృష్ణారావు హర్షం వ్యక్తపరిచారు.

నవభారత్ టయమ్స్ పత్రికపై హక్కుల తీర్మానం

లోకసభలో ఉపసంహరణ

న్యూఢిల్లీ, నవంబర్ 22— అధికార కాంగ్రెసు సభ్యుడు శ్రీ నిహారీలాల్ నాగ్రవాలా హిందీ దిన పత్రిక నవభారత్ టైమ్స్‌పై తెచ్చిన హక్కుల తీర్మానాన్ని ఉపసంహరించుకున్నారని లోకసభ స్పీకర్ శ్రీ జి.ఎస్. ధిల్లాన్ తెలియజేశారు.

పత్రికా సంపాదకుడు క్షమాపణ తెలియచేశారని, పత్రికలో ప్రచురించాడని శ్రీ ధిల్లాన్ చెప్పారు.

అందువల్ల తీర్మానాన్ని ఉపసంహరించుకుంటున్నట్టు శ్రీ నిహారీలాల్ తెలిపారని ఆయన అన్నారు.

హరిజనుల సముద్ధరణకు 41 లక్షలతో పథకాలు

రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది అమలు జరపనున్నట్టు సంక్షేమ శాఖ డైరెక్టర్ ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, నవంబర్ 22—

ప్రస్తుత సంవత్సరంలో హరిజనుల సముద్ధరణకు 41 లక్షల రూపాయల వ్యయంతో నాలుగు పథకాలను అమలు జరపనున్నట్టు సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టర్ శ్రీ ఎమ్. శ్రీరాములు ప్రకటించారు

మొదటి పథకం ప్రకారం "కేర్" సంస్థ సహకారంతో ప్రభుత్వ హాస్టల్స్, సబ్సిడీతో ఎ చేసే హాస్టల్స్‌లో వుండే లక్షమంది పిల్లలకు, ఐయిదున్న లక్షమంది పిల్లలకు, గర్భిణీస్త్రీలకు, పసిపిల్ల తల్లులకు ప్రతిరోజు ఒక అదనపు భోజనం ఏర్పాటు చేస్తారు. ఈ పథకానికి ఏడుకోట్ల 30 లక్షల రూపాయలు బడ్జెట్ చేస్తుంది. కేర్ సంస్థ ఆహార పదార్థాల రూపంలో 135 లక్షలు అందచేస్తుంది.

రెండవ పథకం క్రింద హరిజనులకు పాడి ఎకరువును సరఫరా చేస్తారని డైరెక్టర్ చెప్పారు

ఈ పథకాన్ని సమగ్ర పాల సరఫరా పథకాలవున్న ప్రాంతాలలో. పాలకు గిరాకీ వున్నచోట అమలు జరుపుతారు.

మూడు లక్షల వ్యయంతో మూడువందల మంది హరిజనులకు పాడి పశువులను సమకూర్చడం చేస్తారు. మరికం సత్ఫలితాలను ఇస్తే వచ్చే సంవత్సరం ఎక్కువ మందికి ఈ అవకాశం కల్పిస్తారని ఆయన చెప్పారు.

వ్యవసాయదారులు స్వంతంగా కలిగి వున్న హరిజనులకు లేదా కౌలుకు తీసుకున్నవారికి ఆర్థిక సహాయం చేయడం మరొక పథకం లక్ష్యం. ఇటువంటివారికి ఒక్కొక్క కుటుంబానికి వేయి రూపాయల సహాయం అందచేస్తారని ఆయన చెప్పారు. ఈ మొత్తంలో 500 రూపాయలు సబ్సిడీగాను, అయిదువందల రూపాయలు రుణంగాను అందచేస్తారు.

ఈ సహాయంలో ఈ పథకం హరిజనులు వ్యవసాయ పరికరాలు, ఎరువు, కొనుక్కొనడానికి అవకాశం ఏర్పడుతుంది. ప్రస్తుత సంవత్సరంలో ఈ పథకం అమలు జరుపు మూడు లక్షలు కేటాయించారు.

మరొక పథకం ప్రకారం రాష్ట్రంలోని షెడ్యూల్డ్ కులాలు, వర్గాల వారికి పట్టి రేషంగా ఊలు సౌకర్యం కల్పిస్తారు. ఈ పథకం కోసం అయిదు లక్షలు కేటాయించారు. ఈ మొత్తంలో మూడు లక్షలు షెడ్యూల్డ్ కులాల వారి కోసం, రెండు లక్షలు షెడ్యూల్డు తరగతుల వారికి ఇస్తారు.

ఈ పథకం చిన్న తరహా వ్యాపారం చేయనే షెడ్యూల్డ్ కులాల వారికి, ఇతర వృత్తులలో శిక్షణ పొందిన వారికి వర్తిస్తుంది.

ఆయా గ్రేడ్‌లనుబట్టి ఈ పథకం క్రింద అయిదువందలనుంచి, అయిదువేల వరకు బహుమతులు ఇస్తారని శ్రీ శ్రీరాములు చెప్పారు.

శరణార్థులకు బాస సహాయం

బక్యరాజ్యసమితి నవంబర్ 22—బంగ్లాదేశ్ శరణార్థుల సహాయార్థం పశ్చిమజర్మనీ 12 కోట్ల రూపాయల అదనపు మొత్తం అందజేసినట్లు మొన్న ఇక్కడ ప్రకటించారు.

బక్యరాజ్య సమితి శరణార్థుల హైకమిషనర్ ఈ సహాయం అందచేయనున్నట్లు ఈ ప్రకటనలో వివరించారు.

72 చదరపు కిలోమీటర్ల ప్రాంతం గెరిల్లాల కైవసం

జెస్సోర్, కుష్టియా జిల్లాలలో ముక్తివాహినికి విజయపరంపర

కృష్ణగర్, నవంబరు 22—పరిహద్దులవల్ల నుంచిఅందుతున్న విశ్వసనీయమైన సమాచార ప్రకారంఇటీవల పరిహద్దులలో గల కుష్టియా మహకుమా జిల్లాలో పాకిస్తాన్ సైనికులతో జరిగిన గెరిల్లాలు 17 రోజులవాటు జరిపిన పోరాటం జరిపిన అనంతరం 72 కిలోమీటర్ల ప్రాంతాన్ని విముక్తి గావించినట్లు తెలుస్తున్నది.

జెస్సోర్ జిల్లాలోని మిహర్‌పూర్ నుంచి హిల్లాలో జాఫ్రాబాద్ వరకు గల కీలకమైన పాకిస్తానీ స్థావరాలపై రెండు వైపులనుంచి గెరిల్లాలు దాడిచేశారు.

ఈ పోరాటంలో పాకిస్తాన్ సైన్యం విపరీత నష్టాలకు గురైంది.

పాకిస్తానీ సైన్యం తమ స్థావరాన్ని జీదా నగరం అయిదు మైళ్ళ దూరంలోని దత్రా నగరానికు మార్చుకొనవలసివచ్చింది.

ఛుయాడంగా ఉత్తర ప్రాంతాన్ని ముక్తి వాహిని పూర్తిగా ఆదుపులోకి తెచ్చుకొన్నది.

కుష్టియా జిల్లా జహనాబాద్ పోలీసు స్టేషన్ ఆధీనంలోవున్న తమ్తాగర్ వ్యవసాయ క్షేత్రం సమీపంలో నలువైపుల నుంచి ముక్తివాహిని ప్రత్యేక దళాలు పాకిస్తాన్ సైన్యాన్ని చుట్టుముట్టి చక్రబంధంలో పడవేసినట్టు తెలుస్తున్నది.

హరిజనుల సమస్యలపై ఆర్డినెన్సులు సమర్థనీయమా?

ప్రభుత్వానికి లోకసభ స్పీకర్ సూటి ప్రశ్న

న్యూఢిల్లీ, నవంబరు 22— పార్లమెంటు విరామసమయంలో అనేక ఆర్డినెన్సులు ప్రత్యేకించి కొత్త విన్నుల ఏర్పరుచుకు సంబంధించి జారీచేయడంపట్ల లోకసభ ప్రతిపక్ష సభ్యులు పేరు తమ గట్టి వ్యతిరేకత తెలియజేశారు.

ఆర్డినెన్సుల స్థానే మూడు కొత్త బిల్లులను ప్రవేశపెట్టిన సందర్భంలో ప్రతిపక్ష సభ్యులు ఈ విమర్శ చేశారు.

అర్డినెన్సులను వ్యతిరేకిస్తూ కమ్యూనిస్టు పక్ష సభ్యుడు శ్రీ ఎస్. ఎం. బెర్నర్డ్, మార్క్సిస్టుపక్ష సభ్యుడు శ్రీ జ్యోతిర్మయి బసులుకూడా తీర్మానాలను ప్రతిపాదించారు. బిల్లులతోపాటు ఈ తీర్మానాలను కూడా పరిశీలిస్తారు.

అర్డినెన్సులు జారీచేయడంవల్ల తన వ్యక్తిగత రేకతను లెగడే తెలియజేశారని, గత 15 వ లేక్షన పార్లమెంటు సమావేశం కానందుగా అర్డినెన్సులు జారీచేయడం సమర్థనీయమేనా? అని స్పీకర్ జి. ఎస్. ధిలాన్ ప్రతిపక్షాన్ని ప్రశ్నించారు.

అంగ్లో శరణార్థుల కొరకు ఏ చెప్పి వస్తువులు విధించవలసిన అవసరం లేదని శ్రీ బెర్నర్డ్, శ్రీ బసు అన్నారు ఆదాయం పన్ను బకాయిలను, గుత్తదారుల పనులు చేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తే శరణార్థుల సహాయానికి ఆ ధనం పరిపోయేదని వారు వాదించారు. లేవీ విధింపువిషయంలో అసెంబ్లీల అనుమతి పొంది ఉండవలసిందన్నారు.

అర్థిక విషయాలకు సంబంధించి అర్డినెన్సుల జారీచేయడంలో న్యాయంలేదని జనసంఘ్ సభ్యుడు శ్రీ లక్ష్మీనారాయణ్ పాండే విమర్శించారు.

స్వతంత్ర పక్ష సభ్యుడు శ్రీ హెచ్ ఎం పటేల్ శ్రీ పాండే అభిప్రాయాన్ని బలపర్చారు.

శ్రీ ఎ. బి. దాత్ పాయ్ (జ. సం) శ్రీ ఇంద్రజిత్‌గుప్తా (కమ్యూ) మాట్లాడుతూ అర్డినెన్సుల జారీచేయడం ఏమ అసమ్మతిని తెలియజేయవలసినదని స్పీకర్‌కు విజ్ఞప్తి చేశారు. పార్లమెంటును నిర్లక్ష్యం చేశారని వారు అన్నారు.

పార్లమెంటును నిర్లక్ష్యం చేయాలన్న ఉద్దేశంగాని, రాజకీయ ఉద్దేశంగాని లేదని ఆర్థిక శాఖ స్టేట్ మంత్రి శ్రీ కె. ఆర్. గణేశ్ తెలిపారు. ఆర్థికశాఖ డిప్యూటీ మంత్రిజీ ఇలీలా రోహతగి తెలియజేశారు.

నవంబరు 15 నుంచి పన్నులు కలిగిన వారికి కొన్ని పరిపాలనా సంబంధమైన ఏర్పాట్లకోసం అర్డినెన్సుల జారీచేయవలసి వచ్చిందని వారు చెప్పారు.

అసాధారణ పరిస్థితులలో అర్డినెన్సులు జారీచేయడం జరిగిందని, అందువల్ల అవి అనివార్యమని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ రాజ్ బహదూర్ మధ్యలో జోక్యం కలిగించుకొని చెప్పారు.

అర్డినెన్సులు జారీచేసేహక్కు ప్రభుత్వానికి వున్నదన్న విషయాన్ని పలువారు గుర్తించారని, అయితే, అది ఒక సంప్రదాయంగా కొనసాగకూడదని స్పీకర్ శ్రీ ధిల్లాన్ అన్నారు

రాష్ట్రంలో ఉద్యోగ అవకాశాలు తగ్గుదల

అధికారవర్గాల వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 22— రాష్ట్రంలో 1971 అక్టోబర్ నెలలో గత సంవత్సరం అదే నెలలోని ఉద్యోగ అవకాశాల ఎరిస్థితితో పోల్చిచూస్తే మొత్తంమీద దాదాపు తగ్గినవని అధికార వర్గాలద్వారా తెలుస్తున్నది అయితే, అదే నెలలో ఉపాధికల్పన పెరిగినట్లు ఆ వర్గాల తెలియజేశాయి

గత ఆగస్టు నెలలో 2675 మందికి ఉద్యోగాలు లభించాయి. జూలై నెలలో 2001 మందికి లభించాయి. గత సంవత్సరం అదే నెలలో 2293 మందికి ఉద్యోగాలు లభించాయి. ఆగస్టు నెలలో ఉద్యోగాలు 416

విద్యార్థుల సలహా సంఘం ఏర్పాటుకు సంకల్పం

ఆంధ్ర యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) విశాఖపట్నం, నవంబర్ 21—

ఆంధ్ర యూనివర్శిటీలో విద్యార్థుల సలహా సంఘం ఏర్పాటుకు సంకల్పించినట్లు వైస్-ఛాన్సలర్ శ్రీ ఎల్. బుల్లయ్య వెల్లడించారు.

అనుబంధ కళాశాలల విద్యార్థుల కొరకు అక్కడ పనిచేసే పరిశీలించే నిమిత్తం ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ఏర్పాటుచేసిన వైస్-ఛాన్సలర్ల సమావేశానికి హాజరై, అటుపైన జీ.వి.కె. మీ మహా మండల సంఘం సమావేశానికు మద్రాసుకెళ్లి శ్రీ బుల్లయ్య నేటి మధ్యాహ్నం తిరిగివచ్చారు.

మరొక మూడు సంవత్సరాలపాటు వైస్ ఛాన్సలర్‌గా పనిచేయనున్నట్లు శ్రీ బుల్లయ్యకు రైల్వే స్టేషన్‌వద్ద ఎదురువుడు అధ్యాపకులు, ఆఫీస్ సిబ్బంది, విద్యార్థులు ఘన మైన స్వాగతం చెప్పారు.

పెక్కుమంది స్టేషన్‌వద్ద చేరి శ్రీ బుల్లయ్యకు పుష్పమాలాలంకృతుని చేశారు.

అనంతరం వైస్-ఛాన్సలర్ లాడ్జివద్ద శ్రీ బుల్లయ్య పత్రిక-వారితో మాట్లాడుతూ హైదరాబాద్ సమావేశంలో విద్యార్థుల సముచిత కోరికలను అన్నింటిని ఆమోదించడం జరిగిందని చెప్పారు. ఈ విద్యా సంవత్సరం చేసుకొని ప్రభుత్వం కాలేజీలకు పద్యార్థుల్ సంపాదించనున్నదని ఆయన చెప్పారు.

ఆంధ్ర యూనివర్శిటీ అధ్యక్షులు విద్యార్థుల సౌకర్యాలను మెరుగుపరచినట్లు ఆయన చెప్పారు. ఒక విధం సైకోలజీ ఏర్పాటుచేసి ప్రసిద్ధ మనస్తత్వశాస్త్రవేత్తలను వారి వద్దకు రెండుసార్లు తక్కువ రేటులు ఎదుర్కొన్నట్లు అయిన వెల్లడించారు. విద్యార్థుల సంప్రతింపుల పథకం ఒకటి పనిచేస్తున్న దక్షత అయిన చెప్పారు.

యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ 1.5 లక్షల మంజూరు చేసింది, ఒక విద్యార్థి కేంద్రం భవనాన్ని నిర్మిస్తున్నదని ఆయన చెప్పారు.

హాస్టల్స్ నిర్మాణానికి అదనపు గ్రాంటు

ఒక్కొక్కటి రెండు వందల మందికి వసతి కల్పించగల రెండు విద్యార్థుల హాస్టల్స్ నిర్మాణానికి కమిషన్ 20 లక్షల అదనపు గ్రాంటు మంజూరు చేసిందని ఆయన చెప్పారు. తుపానుకు పడిపోయిన స్టేడియం కు సరిహద్దుగా ఈ మొత్తం లభించిందని ఆయన అన్నారు.

వెయిటింగ్ రిపోర్టు ప్యాకల్స్‌కు వసతి కల్పించగల ఒక హాస్టల్ నిర్మాణం జరుగుతున్నదని ఆయన చెప్పారు.

పెరుగుతున్న కాలం కోసం భవనాల నిర్మాణానికి గాను 19 లక్షలు కేటాయించినట్లు శ్రీ బుల్లయ్య చెప్పారు. అధ్యాపక వర్గానికి, ఇతర సిబ్బందికి భవన నిర్మాణానికూడా ఈ మొత్తంలో ఇస్తు పెడతారని ఆయన చెప్పారు

1970 లో ప్రారంభించిన ఐ. ఎ. ఎస్. ప్రైవేటింగ్ కోర్సును కొనసాగించడానికి ప్రభుత్వం మరి ఎనిమిదేళ్లు మంజూరు చేసిందని, మూడవ బ్యాచ్ 30 మంది విద్యార్థులను చేర్చుకున్నారని ఆయన చెప్పారు.

పెయింటింగ్ పరిశ్రమవారు ఎనిమిదేళ్లు విరాళం ఇచ్చారని, ఈ మొత్తం వెచ్చించి ఇంజనీరింగ్ తరగతులలో పెయింట్ టెక్నాలజీ కోర్సులను ప్రారంభిస్తారని ఆయన వివరించారు.

యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ అయిదు లక్షలు మంజూరు చేసిందని, దానితో 1972 జూలైనుంచి కరస్పాండెన్స్ కోర్సులు ప్రారంభిస్తారని ఆయన చెప్పారు.

హ్యూమన్ జెనిటిక్స్‌కాలు ఏర్పాటుకుకూడా కమిషన్ అంగీకరించిందని, ఈ విషయంలో సహకారానికి కర్నూలు కళాశాలవారు అంగీకరించారని శ్రీ బుల్లయ్య పేర్కొన్నారు.

విద్యాశాఖ సలహాల్నలని యూనివర్శిటీ పట్టుదలచిందని, ఇందుకోసం ఆర్థిక సహాయానికి విజ్ఞప్తి చేశారని ఆయన చెప్పారు.

మెటలర్జీ, కెమికల్ టెక్నాలజీ, ఇన్స్ట్రుమెంట్, మద్రాసులలో పెట్రోలజీ, కోర్సు ప్రారంభించడానికి సంకల్పించినట్లు ఆయన చెప్పారు

రీసెర్చి పోరంను పునరుద్ధరించడం, పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులలో ప్రవేశం సంఖ్య హెచ్చించి. యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ పంచి ఎదిలక్షలు గ్రాంటు పొందడం, మొత్తం 15 మంది ప్రొఫెసర్లను, 25 మంది రీడర్లను, 55 మంది లెక్చరర్లను నియమించడం గత మూడు సంవత్సరాలలో సాధించిన కృషులలో కొన్ని అని ఆయన చెప్పారు.

మద్రాసులో పెద్ద కంప్యూటర్

త్వరలో ఏర్పాటు చేస్తున్నట్టు శ్రీ సంపత్ వెల్లడి

మద్రాసు నవంబర్ 21 — 1.5 కోట్ల రూపాయల విలువచేసే ఇండియాలో కెల్లా పెద్ద కంప్యూటర్‌ను ఇక్కడి జాతీయ సాంకేతిక సంస్థలో త్వరలో నెలకొల్పనున్నారు.

సంస్థ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎస్ సంపత్ ఈ విషయాన్ని నేడు విలేకరులకు తెలియజేశారు.

187 లక్షల గుప్తధనం స్వాధీనం

లోకసభలో మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, నవంబర్ 21 — దేశంలోని వివిధ ప్రాంతాలలో 1970 అక్టోబరునుంచి 1971 నవంబరు నెల వరకు జరిపిన దాడులలో 18783391 రూపాయల మేరకు గుప్త ధనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఆర్థిక శాఖ సహాయ మంత్రి శ్రీ కె. ఆర్. గణేష్ మన్న లోకసభలో శ్రీ పూర్ణచంద్ వస్త్ర అడిగిన ప్రశ్నకు వ్రాతపూర్వకంగా ఇచ్చిన సమాధానంలో తెలియజేశారు.

వాయిదాలపై ట్రాన్సిస్టర్లు



నేషనల్ పనాసోనిక్ 3 బ్యాండ్ ఆల్‌వర్ల్డ్ పోర్టబుల్ ట్రాన్సిస్టర్ నెలకు రూ.8/- ల వాయిదాపై దొరకు. 165/- ప్రతి గ్రామమునకు, పట్టణమునకు పంపబడును.

TOSHI SALES (61)
P. B. 690, New Delhi-1.

తెనాలి మునిసిపాలిటీ

టెండరు నోటీసు

ఈ దిగువన సూచించిన రోడ్లు ఎనలకు సీల్డు టెండర్లు ఆహ్వానించబడుచున్నవి. టెండర్ ఫారములు మునిసిపల్ కమీషనరు వారిచే గాని లేక వారి అధికారము పొందినవారిచేగాని ది. 14.12.71 సాయంత్రము 4 గంటలవరకు స్వీకరించబడును. టెండరు ఆదేరోజు సాయంత్రము 4.30 గంటలకు హాజరైన టెండరుదారుల సమక్షము తెరువబడును. టెండరు వారము ఒకటికి రూ 3.00 ల చొప్పున మునిసిపల్ ట్రెజరీలో గాని, మునిసిపల్ ద్వారాగాని చెల్లించి ది. 13.12.71 న పొందవచ్చును. కనీసం పొయ్యి ఎ ఎస్టిమేటులో నాలుగవ భాగము ఇవ్వబడును

ది 14.12.71 సం. 3.00 లోపు ధరావతు పొయ్యి మాత్రము మునిసిపల్ ట్రెజరీలో చెల్లించి రసీదు జతపరిచిన టెండరును కలిగిన టెండరు పెట్టెలో వేయు వలెను. మిగతా వివరములు ఆఫీసు పనిచేయువేళలలో మునిసిపల్ ఆఫీసులో తెలుసుకొనవచ్చును.

వార్డు నెం.	పని వివరము	ఎస్టిమేటు మొత్తము రూ.	డిపాజిటు రూ.	పనిపూర్తి చేయుకాల పరిమితి
1.	బస్సుల్లండయుండి ఉత్తరమువైపుకు పోవు గిరిరోడు మెయిన్ పై చేయుట	14 000/-	700/-	2 నెలలు
7.	ఓవర్బ్రిడికి దక్షిణపు ఎక్కనున్న రోడును తాడుపొడు వేయుట (సీలు కోటింగు)	10 300/-	515/-	"
13 &20.	మునిస్వామి గుడియు రోడు రిపేరు చేయుట	13,700/-	685/-	"
27.	అంజనేయులు తులు రోడ్డు తాడుపోడు వేయుట (సీలుకోటింగు)	10,600/-	530/-	"

(సం) పి. జి. శ్రీరాములు,
కమీషనరు.
తెనాలి మునిసిపాలిటీ.

తలపాగా విశిష్టత

మద్రాసు, నవంబర్ 21 — భారతీయ తలపాగా అంతర్జాతీయంగా మంచి గౌరవం పొందినదని మద్రాసు యూనివర్శిటీ మాజీ వైస్-ఛాన్సలర్ డాక్టర్ ఎ. ఎల్. ముదలియార్ నేడిక్కడ చెప్పారు

డాక్టర్ పి. వి. రామస్వామి కాంస్య విగ్రహం ఆవిష్కరించిన సందర్భంగా జరిగిన సభలో మాట్లాడుతూ శ్రీ ముదలియార్ పై విషయం చెప్పారు.

తాను, శ్రీ రామస్వామి జీవితాలు అంతర్జాతీయ సభలకు హాజరైనప్పుడు, తాము గుర్తించు కొన్నట్లు ప్రత్యేకించి చూపవలసిన అవసరం వుంటేనే కాదని శ్రీ ముదలియార్ అన్నారు. తాము ప్రవేశిస్తుండగానే సభాప్రాంగణం వద్ద చెంగ్రీ తమ తలపాగాలను గుర్తుంచి వందనంచేసే వారని ఆయన అన్నారు.

"నే నెప్పుడూ నా తలపాగా విడవలేదు. నేను గర్విస్తాను. ఎందుచేత నంటే తలపాగా భారతీయునికి, చిహ్నం అని నా విశ్వాసం" అని శ్రీ ముదలియార్ అన్నారు.

సినో - ఇండియన్ వాణిజ్యం

భారత దేశానికి ఉపయోగమని అభిజ్ఞ వర్గాల భావన

న్యూఢిల్లీ, నవంబరు 21 — చైనా-ఇండియాల మధ్య వాణిజ్యం తిరిగి ప్రారంభమైతే-ఇండియాకు అవకాశాలను ఇస్తుందని వారి తీర్చిస్తున్నదు-విదేశీ ద్రవ్యం సంపాదనలో భారత దేశానికి ఎక్కువగా తోడ్పడుతుందని భావిస్తున్నారు.

— అనేక రకాల వస్తువులను—గోధుమలు మొదలైనవి ఆధునికమైన పారిశ్రామిక వస్తువుల వరకు—అన్ని దేశాల నుంచి దిగుమతి చేసుకుంటుంది. చైనా అవసరాలలో పెక్కింటిని తీర్చగల స్థితిలో భారత దేశం ఉందని అభిజ్ఞవర్గాలు తెలియజేశాయి.

1970లో చైనా సుమారు 1624 కోట్ల రూపాయల విలువగల వస్తువులను దిగుమతి చేసుకొన్నదని, వాటి ఎగుమతులకంటె, దిగుమతులే ఎక్కువ అని ఆ వర్గాలు తెలియజేశాయి.

ఇండియా-సింహళం దేశాలకు సమష్టి విద్యుచ్ఛక్తి గ్రిడ్

డాక్టర్ కె. ఎల్. రావు వివరణ

మద్రాస్ నవంబర్ 21 — ఇండియా, సింహళం దేశాలకు మధ్య సమష్టి విద్యుచ్ఛక్తి గ్రిడ్ ఏర్పాటు చేయడానికి ఉభయ దేశాలు అంగీకరించినట్లు కేంద్ర జలవనరుల మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు చెప్పారు

సింహళం ప్రధాని శ్రీమతి సిరిమావో బండారునాయకేతోను, విద్యుచ్ఛక్తి మంత్రి మైత్రిపాల సేనానాయకేతోను చర్చలు జరిపిన తరువాత నేడు కొలంబోనుంచి తిరిగి వచ్చారు.

గ్రిడ్ ప్రాన్సు మధ్య పున్నట్టుగానే వంద, రెండు వందల కిలోవాట్ల మధ్య విద్యుచ్ఛక్తి మార్పిడికి సంకల్పించినట్లు అయిన చెప్పారు.

ఈ పథకానికి అయిన దాదా ఆరుకోట్లు వ్యయమవుతుందని రెండు, మూడు సంవత్సరాలలో పూర్తి అవుతుందని ఆయన చెప్పారు.

శరణార్థులు వెనుకకు వెళుతున్నారట

పాకిస్తాన్ రేడియో ప్రచారం

న్యూఢిల్లీ, నవంబరు 21— బంగ్లాదేశ్ శరణార్థులు తూర్పు పాకిస్తాన్‌లోని తమ స్వస్థలాలకు వెళ్ళడం ప్రారంభించారని పాకిస్తాన్ రేడియో నేటి రాత్రి ప్రకటించింది.

రాజషాహి జిల్లాలోని గోదాసరి, రోహన్ పూర్ కేంద్రాలకు 117 మంది శరణార్థులు తిరిగి వచ్చారని రేడియో వెల్లడించింది. వీరిలో 40మంది ముస్లింలు కాని వారున్నారట

ఢిల్లీలో మౌలానా భాషానీ ఈద్ ప్రార్థనలు

న్యూఢిల్లీ, నవంబర్ 21 — బంగ్లాదేశ్ వృద్ధనాయకుడు మౌలానా అబ్దుల్ హమీద్ ఖాన్ భాషానీ నిన్న ఇక్కడి ఇద్గాలో ఈద్ ప్రార్థనలు జరిపారు.

నమాజ్ కోసం ఆయన మసీదుకు వెళ్ళినప్పుడు మాత్రమే మౌలానా భాషానీ ఎర్రటి టోపీ ధరించి వున్నట్టు తెలిసింది.

బంగ్లాదేశ్ దౌత్య కార్యాలయంనుంచి అందిన సమాచారం ప్రకారం వీరికాకి వయ్యద్ అలీ విజామి లాగా రాజధానిలోనే వున్నట్టు తెలియజేస్తున్నది.

మైసూరు రాష్ట్రానికి

మైసూరు రాష్ట్రానికి ఆమోదం విద్యామంత్రి 2851 గ్రామీణ,12 కేంద్ర గ్రంథాలయాలను స్థాపించినట్టు బెంగుళూరు వార్త.

బంగ్లాదేశ్ శరణార్థుల సహాయ నిధికి బ్రిటిష్ మంత్రి శ్రీ రిచర్డ్సన్ నుంచి కోటి 80 లక్షల రూపాయల చెక్కును న్యూఢిల్లీలో విదేశాంగ మంత్రి సర్దార్ స్వర్ణసింగ్ స్వీకరిస్తున్న దృశ్యం

ఉత్తర వియత్నాం ప్రధాని డాంగ్ చైనా పర్యటన

పీకింగ్‌లో స్వాగతం

పీకింగ్, నవంబర్ 21 — ఉత్తర వియత్నాం ప్రధాని ఫామ్ వాన్ డాంగ్ నిన్న ఇక్కడికి వచ్చారు. ఆయన ఉత్తర వియత్నాం ప్రభుత్వం, కమ్యూనిస్టు పార్టీ ప్రతినిధి వర్గానికి నాయకత్వం వహిస్తున్నారు.

వామపాక్షి డాంగ్‌కు చైనా ప్రధాని చౌ-ఎన్-లై, ఇతర చైనా నాయకులు స్వాగతం చెప్పారు.

చైనా ప్రభుత్వం, చైనా కమ్యూనిస్టు కేంద్ర కమిటీల ఆహ్వానంపై ఈ ప్రతినిధివర్గం పీకింగ్ వచ్చింది.

చైనా సందర్శించాలని ప్రెసిడెంట్ నిక్సన్ జులై 16న నిర్ణయించుకున్నా తరువాత, పీకింగ్-హనోయి నాయకులకు మధ్య అత్యున్నత స్థాయిలో జరుగుతున్న సమావేశం ఇది

వియత్నాం యుద్ధం పరిసమాప్తికి కొత్త అంతర్జాతీయ సభ

నిక్సన్‌కు చైనా సూచన

లండన్, నవంబర్ 21— వియత్నాం యుద్ధం పరిష్కారానికి కొత్త అంతర్జాతీయ మహాసభ జరపాలని అమెరికా ప్రెసిడెంట్ నిక్సన్‌కు చైనా సూచించినట్లు లండన్ దినపత్రిక "అబ్జర్వర్" వ్రాసింది

గత మాసంలో నిక్సన్ ప్రత్యేక దూత డాక్టర్ కిసింజర్ పీకింగ్ వెళ్ళినప్పుడు ప్రధాని చౌ-ఎన్-లై ఈ సూచన చేసినట్లు ఆ పత్రిక చెప్పింది.

తన వార్తకు ఆధారం తూర్పుయూరప్ వర్గాలని ఆ పత్రిక వ్రాసింది

1954 నాటి జెనీవా ఒప్పందం పూర్తిగా రద్దుచేసి దాని స్థానంలో కొత్తగా అంతర్జాతీయ సభ జరిపి, ఆసియా నుంచి అమెరికా సేనల సంపూర్ణ ఉపసంహరణకు మార్గం వేయాలని చైనా సూచించినదట.

ఈ మహాసభ పీకింగ్‌లో జరిపాలని కూడా చౌ-ఎన్-లై సూచించినట్లు పత్రిక వ్రాసింది

ఆసియా యాజమాన్యం మహాసభలు

న్యూఢిల్లీ, నవంబర్ 21— రేపు ఇక్కడి ప్రారంభం కానున్న నాల్గవ ఆసియా యాజమాన్యం మహాసభలు అదుపుతప్పిన పంతరిందుకుబడుతున్న భారతీయ యాజమాన్యం విధానాల ప్రగతిని ప్రతిబింబించగలవని తెలుస్తున్నది.

ఈ సమావేశాలలో మొత్తం ఎడువందల నుంచి యాజమాన్యపు ప్రముఖులు పాల్గొనవున్నారు. వీరిలో వందమంది విదేశ ఆసియా దేశాలనుంచి వచ్చినవారు.

పాతకాంగ్రెస్ ఆఫీస్‌పై అధికారకాంగ్రెస్‌దాడి

కేరళ ప్రతిపక్ష కాంగ్రెస్ విమర్శ

కొచ్చిన్, నవంబర్ 21—ఎ. ఐ. సి. సి. ఆఫీసు పైన అధికార కాంగ్రెస్ చేసిన దాడిని కేరళ ప్రతిపక్ష కాంగ్రెస్ కార్యవర్గం, డి.సి.సి. అధ్యక్షుల సమావేశంలో తీవ్రంగా విమర్శించారు.

సమావేశానికి పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ శంకర నారాయణన్ అధ్యక్షత వహించారు.

నవంబర్ 27, 28 తేదీలను "అర్థిక సంక్షోభం దినాలు"గా పాటించాలని తీర్మానించారు. ఆ రోజు మన్నట్టు కార్యదర్శి శ్రీ కృష్ణన్ నాయర్ చెప్పారు.

ఇండియాతో మైత్రిని పాక్ నిజంగా కోరిన పక్షంలో...

ముజిబుర్ రహమాన్‌ను వెంటనే విడుదల చేయాలని ప్రధాని ఇందిరాగాంధి ఉద్ఘాటన

సమితి సంఘంలో చైనా ప్రతినిధి ప్రసంగంపట్ల ఉద్రేక పడవలదని ప్రజలకు విజ్ఞప్తి

అహ్మదాబాద్, నవంబర్ 21—

ఇండియాతో మైత్రికి ప్రెసిడెంట్ యాహ్యాఖాన్ చేసిన సూచన చిత్తశుద్ధితో చేసినపక్షంలో ఆయన ముందుగా షేక్ ముజిబుర్ రహమాన్‌ను విడుదల చేయాలని, తూర్పు బెంగాల్‌లో ప్రస్తుతం నిర్వహిస్తున్న "బూటకపు" ఎన్నికలను నిలిపివేసి, బంగ్లాదేశ్ కాందిశీకులు సురక్షితంగా తిరిగి వెళ్ళడానికి వీలుగా ఒక ఒప్పందం చేసుకోవాలని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి స్పష్టంచేశారు.

గుజరాత్‌లో ఒక రోజు పర్యటించిన అనంతరం పత్రికలవారితో మాట్లాడుతూ రంజాన్ పండుగ సందర్భంలో ప్రెసిడెంటు యాహ్యాఖాన్ చేసిన సూచనపై ప్రధాని పైవిధంగా వ్యాఖ్యానించారు.

కడచిన 20 సంవత్సరాలలో ఇండియా ఏకపక్షంగా అణ్వస్త్ర పరీక్షలు చేసినదని, అయితే వాటిని పాకిస్తాన్ ఎన్నడూ ఆమోదించలేదని శ్రీమతి గాంధి పేర్కొన్నారు.

"పీకింగ్ వైఖరి పట్ల ఉద్రేకపడరాదు తగదు"

ఐక్యరాజ్య సమితిలో నిన్న పీకింగ్ ప్రతినిధి అవలంబించిన పాకిస్తాన్ అనుకూల వైఖరి పట్ల ఉద్రేకపడవలదని ప్రజలకు శ్రీమతి గాంధి విజ్ఞప్తి చేశారు.

బంగ్లాదేశ్ సమస్యపై సమితిలో చైనా అట్టి వైఖరిని అవలంబించగలదని తాను భావించానని ఆమె అన్నారు.

ఈ సమస్యను పరిష్కరించడానికి భారత ప్రభుత్వం గైకొనవున్న చర్యలపై దాని ప్రభావం వుండబోదని ప్రధాని స్పష్టం చేశారు

దేశ సరిహద్దులలో జరుగుతున్న సంఘటనల విషయంలో, బంగ్లాదేశ్ కాందిశీకుల సమస్య విషయంలో ఇండియా సొంత నిర్ణయాలు గైకొనగలదని ఆమె అన్నారు.

ఈ పరిస్థితి తీవ్రతను ప్రజలు పూర్తిగా గుర్తించినదని, ఎవరిపట్ల దేశాల అభిప్రాయం ఎలావున్నప్పటికీ జాతీయ ప్రయోజనాలకు అనుగుణంగా వ్యవహరించగలమని అయిన చెప్పారు.

ప్రస్తుత పరిస్థితి దారుణ పరిణామాలకు దారితీయగలదన్న ఇండియా అభిప్రాయంతో ఎక్కువ దేశాలు ఏకీభవించినవని ఆయన అన్నారు.

ప్రస్తుత పరిస్థితినుంచి దేశం విజయవంతంగా బయటపడగలదని తాను పూర్తిగా విశ్వసిస్తున్నట్లు ప్రధాని చెప్పారు.

భారతీయ విదేశీ కాంగ్రెస్

ఇంగ్లండ్‌లో ఏర్పాటు

లండన్, నవంబర్ 21—అధికార కాంగ్రెస్‌లో పన్నిహిత సహకారం, సంఘం దింగం భారతీయ విదేశీ కాంగ్రెస్‌ను ఇంగ్లండ్‌లో ఏర్పాటుచేశారు.

ఇండియా నుంచి వలస వచ్చిన వారిలో జాతీయతత్వం పెంపొందించడం, విదేశాలలో ఇండియా వ్యతిరేక ప్రచారాన్ని ఎదుర్కొనడం ఈ సంస్థ లక్ష్యాలు

ఇండియా నుంచి వలస వెళ్ళిన వారే ఇట్టి సంస్థను ఏర్పాటు చేసినట్లు వారి ఎంబాడ్ అధికార కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ ఉమ్రావ్‌సింగ్ చెప్పారు.

డాక్టర్ సి.వి. రామన్ ప్రథమ వరంతి: పలువురినివాళులు

ప్రత్యేక స్టాంపు విడుదల

బెంగుళూరు, నవంబర్ 21— సుప్రసిద్ధ భారతీయ భౌతికశాస్త్రవేత్త, నోబెల్ బహుమతి గ్రహీత డాక్టర్ సి. వి. రామన్ ప్రథమ వర్ధంతి సందర్భంగా స్మారకచిహ్నంగా వేసినట్టి స్టాంపును నేడిక్కడ విడుదలచేశారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు ప్రముఖులు తోటమాలి అర్పించారు.

రామన్ పరిశోధన సంస్థవద్ద స్టాంపును మైసూర్ గవర్నర్ శ్రీ ధర్మవీర విడుదల చేశారు

పట్టాన భౌతికశాస్త్రాభివృద్ధికి ఆయన చేసిన సేవలు గణనీయమైనవి. అధ్యక్షత శ్రీ రామన్ కొత్త ప్రపంచంలో అనుపమానమైన ప్రభావం నెరపారని శ్రీ ధర్మవీర అన్నారు.

మేనేజర్ల కొరత ఏర్పడే అవకాశం

న్యూఢిల్లీ, నవంబర్ 21— సకాలంలో తగిన చర్యలు గైకొనకపోతే, భారతీయ పరిశ్రమలకు సుశిక్షితులైన మేనేజర్ల కొరత ఏర్పడవచ్చునని ఆర్థిక శాస్త్రీయ పరిశోధన సంస్థ పరిశోధకులు వెల్లడించింది

ఈ కొరత, ఇప్పటికే పని చేస్తున్న సంస్థలకంటె కొత్త కంపెనీలకు ఎక్కువ ఏర్పడవచ్చునని తెలుస్తున్నది.

గత మూడు ఎండవ్వ ఎజ్రాకాలలో సాధించిన అభివృద్ధి వేగంలో 1980 నాటికి 1,33 000 మంది మేనేజర్లు కావలసి వుంటారని తేలుస్తున్నది. 1980 నాటికి మొత్తం 99 వేలమంది మాత్రమే మేనేజర్లు వున్నారు. ఏటా మూడువేలమంది వంతున అవసరమవుతారు.

71 పేద పరిశ్రమల సర్వే ప్రాతిపదికగా జరిగిన ఈ పరిశీలనను బట్టి ప్రస్తుతం ప్రభుత్వ ప్రయివేటు రంగాలలో 5.3 విస్తృతిలో మేనేజర్లు వున్నారని తెలుస్తున్నది

ప్రతి వెయ్యిమంది ఉద్యోగులకు ప్రభుత్వ రంగం సంస్థలలో 45 మంది వంతున, ప్రయివేటు రంగం సంస్థలలో 27 మంది వంతున మేనేజర్లు వున్నారు.

చైనా విమానానికి ప్రమాదం

25 మంది గల్లంతు

తైపే నవంబర్ 21 — ఒక చైనా విమానం 25 మంది ప్రయాణీకులతో తైవాన్, హాంగ్ కాంగ్ మధ్య సముద్రంలో కూలిపోయివుంటుందని భయపడుతున్నారు

ఈ విమానం బలవంతంగా మళ్ళింపబడ అవకాశాలేవీ. ఎమ్మార్సీ అలాంటి విమానంలో చైనా రివల్లిక్ విమానయాన సంస్థ చెయిర్మన్ చెప్పారు.

పదిమంది పాక్ సైనికుల మృతి

భారతీయ సరిహద్దు భద్రతా దళాలతో కాల్పులలో

జల్పాయిగురి, నవంబరు 21— జల్పాయిగురి జిల్లా రాజ్‌గంజ్ పోలీసు పరిధిలోని ప్రాంతంలో పెక్కు గ్రామాలపై కాల్పులు తిరిగి ప్రారంభించిన పాకిస్తాన్ సైన్యంతో భద్రతాదళాలు ఎదురుకాల్పులు జరిపగా ఎనిమిదిమంది మరణించినట్టు తెలుస్తున్నది.

కాల్పులు గురువారి ప్రారంభమై నేటి మధ్యాహ్నంవరకు కొనసాగినవి.

పాకిస్తాన్ సైన్యం ఎంబాంకర్ రెండు బెటాలియన్లు సైన్యాన్ని కలిపి పదమీ పడ గ్రామాలను ఖాళీ చేయించినట్టు సరిహద్దు అవతలివైపు వున్నవారు అందించిన వార్తలవల్ల తెలుస్తున్నది.

బంగ్లాదేశ్‌లో డాక్టర్లపై అఘాయిత్యాలు

న్యూఢిల్లీ, నవంబర్ 21— బంగ్లాదేశ్‌లో యాహ్యాఖాన్ ప్రభుత్వం ప్రధానంగా బెంగాలీ డాక్టర్లపై దౌర్జన్య కర్యలు జరుపుతున్నదని ఢిల్లీలోని బంగ్లాదేశ్ దౌత్య బృందం అధిపతి శ్రీ హెచ్. ఆర్. చౌదురి చెప్పారు.

గాయపడిన బెంగాలీల గురించి ఆర్థిక విప్లవమందు నిలచిన సమాధానాలు చెప్పిన డాక్టర్లను పాకిస్తాన్ చిత్రహింసలకు గురిచేసి దండించేవిధం జరుగుతాయి అనుకు తెలుసునని అయిన చెప్పారు.

ఢిల్లీలో పైన్యం సంఘం తనకు జరిపిన సన్మాన సభలో ఆయన ఈ విషయాలు చెప్పారు.

బంగ్లాదేశ్ సమస్యకు రాజకీయ పరిష్కారం

"ప్రావ్డా" వివరణ

మాస్కో, నవంబర్ 21— తూర్పు బెంగాల్ సంఘటనలకు పాక్, ఇండియా సంబంధాలకు సంబంధించినవి, శరణార్థులు వెనుకకు వెళ్ళడానికి రాజకీయ పరిష్కారం ఒక్కటే మార్గమని కమ్యూనిస్టు పార్టీ పత్రిక "ప్రావ్డా" వ్యాఖ్యానించింది.

ప్రపంచ సంఘటనల సమీక్ష భాగంగా వ్యాఖ్యానం చేస్తూ, శరణార్థుల సమస్యను ఉభయదేశాలమధ్య సంఘటనగా చిత్రించరాదని పత్రిక పేర్కొన్నది

ప్రాంతంలో పరిస్థితి సమసించడానికి కొందరు ఇండియాపై నింద వేయవచ్చు కాని, ఇది పూర్తిగా తప్పుడు ప్రయత్నాలని "ప్రావ్డా" హెచ్చరించింది.

పాకిస్తాన్ సైనిక ప్రభుత్వం దౌర్జన్యాల పరిణామంగానే సమస్య పరిస్థితి ఏర్పడిందని పత్రిక వ్రాసింది.

ముక్తివాహినితో పోరులో పాక్ సైన్యానికి భారీ నష్టాలు

కృష్ణనగర్, నవంబర్ 21— బంగ్లాలోని జెస్సోరి జిల్లాలో మహేశ్వపూర్ వద్ద ఈ ఆదివారం ముక్తివాహినిదళంతో జరిగిన తీవ్ర సంఘర్షణలో పాకిస్తాన్ సైన్యానికి భారీ నష్టాలు వాటిల్లినట్లు, చివరికి సైన్యం ఆ ప్రాంతం విడిచిపోవలసివచ్చినట్టు సరిహద్దు అవతలినుంచి అందినవార్తలు తెలుపుతున్నాయి.

చీపురుపల్లి సమితిలో సన్నకారు రైతులకు ఋణాల పంపకం

విశాఖపట్నం, నవంబరు 22— చీపురుపల్లి పంచాయితీ సమితికి చెందిన అడ్డాంకి వద్ద సమితి అధ్యక్షులు శ్రీ జి. కృష్ణమూర్తి 51 మంది చిన్నకారు రైతులకు 15 వేల రూపాయల ఋణాన్ని పంచిపెట్టారు. సమితి విస్తరణాధికారి శ్రీ పి. ప్రసాదరావు సహకార విస్తరణాధికారి శ్రీ ఎం. ఎస్. ఎస్. రాజు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ సత్యభామ మహిళామండలి వారు ఇటీవల చీపురుపల్లిలో తమ పద్నాలుగవ ఆటలపోటీలను నిర్వహించారు సమితి అధ్యక్షులు శ్రీ జి. కృష్ణమూర్తి రాజు గెలుపొందిన వారికి బహుమతులు పంచిపెట్టారు తొలుత శ్రీమతి మంచాల రామాలక్ష్మి జాతీయజెండా ఆవిష్కరించారు. శ్రీయుతులు పి. ప్రసాదరావు ఎం.ఎస్.ఎస్. రాజు ప్రసంగించారు ముఖ్యపేజీ శ్రీమతి సూర్యకాంతమ్మ వందన సమర్పణ చేశారు

విజయనగరం స్కూల్ టీచర్ అరెస్టు

విజయవాడ, నవంబరు 21— స్థానిక మునిసిపల్ ఎలిమెంటరీ స్కూల్ టీచర్ పై యలమంచిలి రాఘవాచారులను నేడు పోలీసులు అరెస్టుచేశారు

గత 18వ తేదీన ఈ వ్యక్తి ఒక బాలిక స్కూలులో బెత్తంతో కొట్టడంవల్ల ఆ బాలిక ఎడమకన్నుకు గాయం తగిలింది

ఎడమకన్ను పోలేనట్లు వైద్య తమ కొడి అభిప్రాయపడి నేడు అరెస్టు చేశారు

ఎ.ఐ.సి.సి. ఆఫీసు ఆక్రమణ

దౌరన్యంగా జరగలేదని శ్రీమతి గాంధి ప్రకటన

అహ్మదాబాద్, నవంబర్ 21—న్యూఢిల్లీలో ఎ. ఐ. సి. సి. కార్యాలయాన్ని దౌర్జన్యంతో ఆక్రమించుకోనడాన్ని తాను ఆమోదించలేదని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి చెప్పారు.

అయితే అధికార కాంగ్రెస్ వాయకులు ఉద్యోగం ఆహ్వానంపై చెప్పారు కమలదేవీ సంఘటన దౌర్జన్యంతో జరిగిందికాదని ఆమె పత్రికా విలేకరులతో అన్నారు.

ఈ విషయాన్ని కొందరు స్వార్థపరులు అనవసరంగా అతిగా వర్ణించారని ఆమె అన్నారు.

యువకుల ఉత్సాహాన్ని నిరోధించడం కష్టమని అన్నారు.

రాష్ట్రాల మధ్య వివాదాలు

సంప్రతింపుల ద్వారా పరిష్కరించుకొనాలని ప్రధాని హితవు

దాహోద్ (గుజరాత్) నవంబర్ 21— దేశంలో రాష్ట్రాలమధ్య తరచు వివాదాలు ఉత్పన్నంకావడాన్ని ప్రధాని గమనిస్తూ, ఈ వివాదాలను సంప్రతింపుల ద్వారా పరిష్కరించుకోవాలని కోరారు.

ఈ వివాదాల పరిష్కారానికి ఇతర పద్ధతులను అవలంబించడంవల్ల పరిష్కారమవ్వడం ఉత్పన్నం కాలేదని ఆమె అన్నారు.

దాహోద్ ప్రాజెక్టుకు శంకుస్థాపనచేస్తూ ఈ ప్రాజెక్టును అంకితంగా ప్రారంభించడంజరిగిందని ప్రధాని చెప్పారు.

అంతర్ - తపాల శాఖ

కాకినాడలో నాన్ క్వార్టర్లు (టైపు I క్వార్టర్లు-12, టైప

అనంతపురంలో పోస్టు గ్రాడ్యుయేట్ కేంద్రం

ము. ఖ్యమంత్రిచే ప్రారంభోత్సవం

కొత్త పన్నులు విధించనున్నట్టు బహిరంగసభలో వెలడి

అనంతపురం నవంబరు 22— రాష్ట్రంలోని మూడు పోస్టు గ్రాడ్యుయేట్ కేంద్రాలు బాగా అభివృద్ధి చెందుతున్నాయని, నెమ్మదిగా స్థిరంగా విశ్వవిద్యాలయాలుగా రూపొందుతున్నాయని ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు గత శనివారంనాడు ఇక్కడ పోస్టుగ్రాడ్యుయేట్ కేంద్రానికి ప్రారంభోత్సవంచేస్తూ చెప్పారు.

ప్రాథమిక దశలో కేంద్రాలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రస్తావించి, అభివృద్ధి దశలో ఇబ్బందులు ఎదురవడం సామాన్యమని చెప్పారు. స్వంత భవనాలు నిర్మించుకోవడంవల్ల, కొత్త, ఆధునాతన పరికరాలతో లిబరేరీలు ఏర్పాటుచేసుకోవడంవల్ల అయిన హర్షం వెలిబుచ్చారు.

అంతకుముందు శ్రీ వెంకటేశ్వర పశు విద్యాలయం సైన్స్ బ్లాకులను డాక్టరు జగన్నాథరెడ్డి అతిథులకు స్వాగతం చెప్పారు. ఈ పోస్టుగ్రాడ్యుయేట్ కేంద్రాన్ని 1968 ప్రభుత్వ ఆర్ట్సు కళాశాలలో ప్రారంభించడం జరిగిందని అయిన చెప్పారు. ఆ కేంద్రం అభివృద్ధిని సమీక్షిస్తూ, రాయలసీమ అభివృద్ధి బోర్డుమంచి నిధులు కేటాయించాలని డాక్టరు రెడ్డి విజ్ఞప్తి చేశారు.

నిజాం కాలేజ్ భవనంలకు ఉప ముఖ్యమంత్రి శ్రీ వి. వి. సుబ్బారెడ్డి ప్రారంభోత్సవం చేశారు. ఆ సందర్భంగా మాట్లాడుతూ, విద్యావంతులైన యువకులలో నిరుద్యోగ సమస్యను పరిష్కరించవలసిన ఆవశ్యకతను గురించి నొక్కిచెప్పారు.

విద్యార్థుల హాస్టల్ భవనానికి న్యాయశాఖ మంత్రి శ్రీ పి. జనారెడ్డి ప్రారంభోత్సవం చేశారు. విద్యార్థుల క్రమశిక్షణ అవసరం గురించి అయిన నొక్కిచెప్పారు. విద్యా భవనంకు సివిల్ సప్లయిస్ శాఖ మంత్రి శ్రీ తుల్లా సుబ్బాయుడు ప్రారంభోత్సవం చేశారు.

కొత్త పన్నులు

బంగ్లాదేశ్ శరణార్థుల కోసం ఖర్చు చేయడా కేంద్రం కొత్తగా వేయదలచిన పన్నులను వంతోషంగా భరించాలని ముఖ్యమంత్రి శ్రీ నరసింహారావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

శ్రీ నరసింహారావు జిలాలో పర్యటన సందర్భంగా అనేక సభలలో ప్రసంగించారు. అనంతపురం మునిసిపల్ కార్పొరేషన్ పాలక మండలి.

దరిద్రరేఖకు దిగువన ఉన్నవారికి ఇళ్ళస్థలాలు కేటాయింపు

దరిద్రరేఖకు దిగువన ఉన్నవారికి ఇళ్ళస్థలాలు కేటాయించాలని ముఖ్యమంత్రి శ్రీ నరసింహారావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

శ్రీ నరసింహారావు జిలాలో పర్యటన సందర్భంగా అనేక సభలలో ప్రసంగించారు. అనంతపురం మునిసిపల్ కార్పొరేషన్ పాలక మండలి.

దరిద్రరేఖకు దిగువన ఉన్నవారికి ఇళ్ళస్థలాలు కేటాయించాలని ముఖ్యమంత్రి శ్రీ నరసింహారావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

రాష్ట్ర మంత్రి శ్రీ శీలం సిదారెడ్డి ఒంగోలుజిల్లా రామతీర్థం వద్ద కరవు నివారణ పథకం కింద నిర్మించిన రోడ్డుకు ప్రారంభోత్సవం చేసినప్పటి చిత్రం. జిల్లా కలెక్టర్ శ్రీ కె. చంద్రయ్యను కూడా ఫొటోలో చూడవచ్చు.

గుంటూరు జిల్లాలో 195 వేల ఎకరాలలో రెండవ పంట

—కలెక్టర్ ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు, నవంబర్ 22— గుంటూరు జిల్లాలో ఈ సంవత్సరం 195 వేల ఎకరాలలో రెండవ పంట వరి, మెట్ట పంటలు ప్రత్తి వేయకనగ పండించడానికి నీరు పరవరా చేస్తామని కలెక్టరు శ్రీ కె జయభారత రెడ్డి మొన్న ఇక్కడ ప్రకటించారు.

రెండవ పంట అయితట్లు ప్రకారం 44 560 ఎకరాలలో వరి, 1,50,855 ఎకరాలలో వేరుశనగ, ప్రత్తి మొదలగు మెట్ట పంటలు వండించడానికి, డాల్వా వరిసాగు కింద బానట్ కాలువలలో 39 362 ఎకరాలకు రేపల్లె కాలువకు 5,199 ఎకరాలకు నీటి వసతి కల్పిస్తారని అయిన తెలిపారు

మెట్ట ఆయకట్టు నీటి కింద తెనాలి కాలువలో 77,590 ఎకరాలకు, రేపల్లె కాలువలో 35,088 ఎకరాలకు, బానట్ల కాలువలో 38 196 ఎకరాలకు నీరు అందచేస్తారని చెప్పారు.

తాగర్లమూడి చెక్కలో ఆరేసుంగు, పొన్నూరు కాల్వకింద 8 831 ఎకరాలకు, పూండ్ల చెక్కలో పూండ్ల, అప్పికట్ల కాల్వ క్రింద 6 544 ఎకరాలకు వరిసాగుకు నీరు ఇవ్వడం జరుగుతుందని. బానట్ల చెక్కలో పుల్లాయపాలెం కర్లపాలెం, కంక, అప్పికి, తిమ్మరాజు, పెరాలి కాల్వలకింద 18 124 ఎకరాలలో వరిసాగుకు నీరు ఇస్తారని విజాం పట్టం కాల్వకింద 1989 ఎకరాలకు పశ్చిమ ప్రాంత కాల్వకింద 3 921 ఎకరాలలో వరి సాగుకు నీరు పరవరా చేస్తారని అయిన వివరించారు.

రేపల్లె కాలువకాలో కొత్త వేమవరం, బట్రోలు పెద్దవరం, ఉత్తర బర్లేపల్లి, తూర్పురాయపూడు, పశ్చిమ రాయపూడు కాల్వల క్రింద భట్టిప్రోలు, మారేపల్లి కోనేటిపురం, పెద పులిపర్రు, పల్లెకోన, దూళిపూడి గ్రామాలకు 5199 ఎకరాలలో వరిసాగుకు నీరు పరవరా చేస్తారు.

కృష్ణా పశ్చిమ డెల్టా మధ్య ప్రాంతంలో కృష్ణా పెద్దకాల్వ, తూర్పు ప్రాంత కాల్వ, కిడాంపట్నం కాల్వ, పశ్చిమ ప్రాంతకాల్వల క్రింద 48,334 ఎకరాలలో మెట్ట పంటలకు, డెల్టా పశ్చిమ ప్రాంతంలో తుంగభద్ర, ఆరేమండ, శ్రీరంగపురం, పొన్నూరు నదుల కొత్త ముల్లయపాలెం కాల్వల క్రింద 32 377 ఎకరాలకు మెట్టపంటలకు నీటివసతి కల్పిస్తారు

డెల్టా తూర్పు ప్రాంతంలో కొలూరు, కొల్లిపర, పెదకూరపాడు చెక్కల క్రింద 70,144 ఎకరాలలో మెట్ట పంటలకు నీరు అందచేస్తారని వివరించారు.

70 రోజుల పంటలు మాత్రమే పండించవలెనని, నీటిని పొదుపుగా వాడుకొనవలెనని కలెక్టర్ రైతులకు విజ్ఞప్తిచేశారు.

డాల్వా వరిసాగు క్రింద ప్రకటించని భూములలో వరిసాగు చేసినవారికి అదిక పెన్షన్లు చేయబడునని, తదితర పూర్తి వివరాలకు రైతులు వెంటనే తమ కార్యాలయంగాని, రెవిన్యూ డివిజనల్ ఆఫీసులను గాని కలుసుకొని పొందవలసిన అయిన సూచించారు.

ఆకాశవాణి కేంద్రాల అభివృద్ధి

విజయవాడ అభ్యుదయ వేదిక సభ అభ్యర్థన

విజయవాడ, నవంబరు 22 — మొన్న ఇక్కడి హోటల్ నటరాజ్ రూప్ గార్డెన్ హాలులో "అభ్యుదయ వేదిక" ఆధ్వర్యాన ఆంధ్రప్రదేశ్‌లో ఆకాశవాణి కేంద్రాల అభివృద్ధి గురించి ఆంధ్ర ఎడ్యుకేషన్ సొసైటి ప్రెసిడెంటు శ్రీ యలమంచిలి చంద్రశేఖర్ అధ్యక్షతన సభ జరిగినది.

సభలో సర్వశ్రీ కొత్తపల్లి రాజగోపాలరావు, రావూరి వెంకట సత్యనారాయణరావు, కవుబూరి వెంకటేశ్వరరావు, పొత్తూరి పుల్లయ్య, పి. సోమరాజు, వి. వి. నరసింహరావు ఉపన్యసించారు. ముఖ్యంగా ఆకాశవాణి, విజయవాడ కేంద్రం అభివృద్ధికి తగు సూచనలు చేశారు. కార్యక్రమాల నిర్ణయంలో, వాటి ప్రసారాలలో ప్రస్తుతం అవలంబిస్తున్న కొన్ని పాత పద్ధతులను తక్షణమే మార్చుకోవలెనని కూడా వక్తలు అధికార్లకు విజ్ఞప్తి చేశారు.

వేదిక అధ్యక్షులు శ్రీ ఆర్.ఎస్. రాయలు కేంద్ర రేడియో సమాచార శాఖ మంత్రి శ్రీమతి నందినీ సత్పతికి, రాష్ట్ర సమాచార, ప్రజాసంబంధాల శాఖ మంత్రి శ్రీ అక్కిరాజు వాసుదేవరావుకు వేదిక తరపున పంపే విజ్ఞప్తి పత్రాలను చదివి వినిపించారు.

రాజ్యసభ సభ్యులు, కేంద్ర రేడియో సలహా సంఘం సభ్యులు శ్రీ కొత్తపల్లి రాజగోపాలరావు ఆంధ్రప్రదేశ్‌లోని రేడియో కేంద్రాల అభివృద్ధికి తమ శాయశక్తుల కృషిసల్పగలమని వాగ్దానంచేస్తూ శ్రీమతి నందినీ సత్పతికి వేదిక మెమొరాండాన్ని తాము అందచేయుగలమని స్వీకరించారు.

ఆకాశవాణి - విజయవాడ కేంద్రం డైరెక్టరు శ్రీ బాలాంత్రపు రజనీ కాంతరావు మాట్లాడుతూ పత్రికలు సూచించిన కొన్ని సూచనలను తాము సహృదయంతో పరిశీలించగలమన్నారు.

ఆలిండియా రేడియో రీజియన్ డిప్యూటీ డైరెక్టరు ఆనరబుల్ శ్రీ ఎస్. ఎస్. మూర్తితో సహా పట్టణం చుట్టు ప్రక్కల గ్రామాలకు చెందిన పెక్కుమంది ప్రముఖులు సభకు వచ్చారు.

రాష్ట్రంలోని ఏ రేడియో కేంద్రానికి తగినంత శక్తిగల ట్రాన్సుమిటర్ లేనందువల్ల ఇతర ప్రాంతాలలో నివసించే తెలుగు ప్రజలకు, తెలుగు కార్యక్రమాలు వినే అవకాశం లేకుండా పోతున్నదని ఆ మెమొరాండంలో పేర్కొన్నారు.

విశాఖపట్నం రేడియో కేంద్రానికి వంద కిలో వాట్ల శక్తిగల ట్రాన్సు మిటర్ ఏర్పాటు చేయాలని, విజయవాడ స్టేషన భవనాలను తరిగివిస్తరించాలని, ప్రతి జిల్లాలో తక్కువ శక్తిగల ట్రాన్సు మిటర్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని వారు ఆ మెమొరాండంలో కోరారు.

32 పోషకాహార సంఘరా కేంద్రాలు

గుంటూరులో పేదవర్గాలు నివసిస్తున్న ప్రాంతాలలో ఏర్పాటు

గుంటూరు, నవంబర్ 22— గుంటూరు పట్టణంలో పేదవర్గాలు నివసిస్తున్న ప్రాంతాలలో 32 పోషకాహార సరవరా కేంద్రాలను ప్రారంభించినట్లు జిల్లా సాంఘిక సంక్షేమం శాఖాధికారి శ్రీ కె సాల్మన్ ఒక ప్రకటన చేశారు. ఈ కేంద్రాల ద్వారా ఎనిమిది వేల మంది పేద బాలబాలికలకు పోషకాహార పదార్థాలను సరవరా చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు

లయన్స్ క్లబ్‌కు తదితర సంస్థ పేదలకు ఈ కేంద్రాలను నిర్వహిస్తారని శ్రీ సాల్మన్ పేర్కొన్నారు. 1971-72 సంవత్సరంలో ఈ కార్యక్రమం అమలుకు 3 33,680 రూపాయల మొత్తాన్ని కేటాయించినట్లు ఆయన ప్రకటనలో తెలియజేశారు.

జిల్లాలోని 13 పంచాయతీ సమితులలో 18 పోషకాహార సరవరా కేంద్రాలను ప్రారంభించడం జరిగింది. వీటి ద్వారా 1750 మంది గిరిజన తెగల బాలబాలికలకు పోషకాహారాన్ని సరవరా చేస్తారని. జిల్లాలో మరో 41 కేంద్రాలను ప్రారంభించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయని. వీటికి సంబంధించిన ప్రతిపాదనలను ఇప్పటికే ప్రభుత్వానికి పంపడం జరిగింది జిల్లా సాంఘిక సంక్షేమ శాఖాధికారి (ప్రకటనలో) వివరించారు.

గజరంలో శతాధిక వృద్ధుని బాలధర్మం

తాళ్ళపూడి, నవంబరు 22— ఇక్కడకు సమీప గ్రామమైన గజరంలో అయిదవతరానికి చెందిన శతాధికవృద్ధుడు శ్రీ ఉప్పలపాటి కృష్ణమ్మ మృతిచెందారు.

నాగార్జున సమితిలో సహాయ కార్యక్రమాలు

నల్లగొండ కలెక్టర్ పరిశీలన

నల్లగొండ, నవంబరు 22— నల్లగొండ కలెక్టర్ శ్రీ కె. ఓబయ్య ఇటీవల నాగార్జున సమితి బ్లాక్ ప్రాంతంలో పర్యటించి బ్లాక్ గ్రామాలలో కరవు పనులు, సహాయ కార్యక్రమాల క్రింద ప్రారంభించిన పశుసంవర్ధక కార్యక్రమాలను, వాటిద్వారా పొందించిన అభివృద్ధిని పరిశీలించారు.

ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు, జిల్లా అధికారులు కలెక్టర్ వెంట వున్నారు. జిల్లా కలెక్టర్ శ్రీ ఓబయ్యకు నాగార్జున సమితి అధ్యక్షుడు, ఉపాధ్యక్షులు శ్రీయుతులు శ్యామసుందర్ రెడ్డి, వైరామచంద్రయ్య బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ శ్రీనివాసరెడ్డి, వి. డి.ఓ శ్రీ వి చంద్రరావు స్వాగతం చెప్పి, బ్లాక్ గ్రామాల పరిస్థితిని, అక్కడ కొనసాగుతున్న కార్యక్రమాలను గురించి వివరించారు.

చిట్యాలలో కెనరాబ్యాంకి శాఖ

చిట్యాలలో ఏర్పాటైన కెనరా బ్యాంకి శాఖకు నల్లగొండ కలెక్టర్ శ్రీ కె. ఓబయ్య ఈ నెల 19న ప్రారంభోత్సవంచేసి, బ్యాంకి రైతులకు మంజూరుచేసిన 15 వేల రూపాయల ఋణం మొత్తాన్ని పంపిణీచేశారు. రైతులు ఈ ఋణం మొత్తాన్ని సంపుపెట్టు అమర్చుకొనడానికి వినియోగిస్తారు.

కెనరా బ్యాంకి ఇంతవరకు 64 మందిసన్నకారు సామాన్య రైతులు వ్యవసాయ కూలీలకు పంపుపెట్లు ఎలక్ట్రిక్ మోటార్లు కొనేదు చేసుకొనడానికై లక్ష 29 వేల రూపాయల మొత్తాన్ని మంజూరు చేసింది.

సభలో కలెక్టర్ శ్రీ కె ఓబయ్య ప్రసంగిస్తూ, కెనరా బ్యాంకి రూపొందించిన పథకం క్రింద నల్లగొండ జిలాలోని 41 గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరవరా ఏర్పాట్లు జరుగుతాయన్నారు. కెనరా బ్యాంకి రైతులకు 2500 పంపుపెట్లు కొనుక్కోడానికై 50 లక్షల రూపాయల మేరకు ఋణ సౌకర్యం కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు.

బ్యాంకి పారిశ్రామిక సలహాదారు డాక్టర్ ఆర్. వి. రావు ప్రసంగించారు. సభకు ప్రాజెక్టు ఆఫీసర్ శ్రీ పి. వి. ఆర్. కె. ప్రసాద్ అధ్యక్షత వహించారు. కొలత బ్యాంకి హైదరాబాదు శాఖ మేనేజరు శ్రీ ఎస్. ఎ. నాయక్ సభికులకు స్వాగతం చెప్పి కెనరా బ్యాంకికి 324 శాఖలు వున్నాయని, 166 కోట్ల మేరకు పనులు అందజేయబడి వున్నాయని అన్నారు తుపానిరిలో ఇదివరకు బ్యాంకి శాఖను ఏర్పాటుచేయడం జరిగిందని. దానిద్వారా ఆ ప్రాంతంలో డెయిరీకి ఋణ సౌకర్యం కల్పించడం జరిగిందని ఆయన చెప్పారు.

చిట్యాలలో ఏర్పాటైన బ్యాంకి శాఖలో శాఖాధికారి ప్రారంభించవలసినది ఆయన స్థానికులకు విజ్ఞప్తి చేశారు.

కెనరా బ్యాంకి మేనేజరు శ్రీ కె ఎం. భాషా వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమానికి కానమనిట్టుడు శ్రీ రామచంద్రరెడ్డి, అధికారులు అనధికారులు అధిక సంఖ్యలో హాజరయ్యారు మొదటి రోజున బ్యాంకులో మిల్కీ ప్రాజెక్టు అందిన 50 వేల రూపాయల మొత్తాన్ని డిపాజిట్ చేశారు.

మోతుకూరు సమితిలో నల్లగొండ కలెక్టర్ పర్యటన

నల్లగొండ కలెక్టర్ శ్రీ కె. ఓబయ్య ఈ నెల 17 న మోతుకూరు సమితి కార్యాలయాన్ని సందర్శించారు.

విజయవాడ రేడియో కేంద్రం నుంచి దేశభక్తి గీతాల ప్రసారం

విజయవాడ, నవంబరు 22— విజయవాడ ఆకాశవాణి కేంద్రంనుంచి సోమ, మంగళ, శుక్రవారాలలో ఉదయం 6.55 గంటలకు దేశభక్తి గీతాలు ప్రసారమవుతాయి ఈ కార్యక్రమం నేటినుంచి కొనసాగుతున్నది.

మద్రాసులో రామన్ తపాలా బిళ్ళ విడుదల

మద్రాసు, నవంబర్ 22— రామన్ స్మారక తపాలా బిళ్ళను నిన్న మద్రాసులో పోస్టు మాస్టర్ జనరల్ శ్రీ దయానందన్ విడుదల చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభకు వలువుడు ప్రముఖుడు హాజరైనారు.

కర్నూలు పంచాయితీ సమితికి మిగులు బడ్జెట్

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కర్నూలు, నవంబరు 22 — ఈ నెల 19 న జరిగిన కర్నూలు పంచాయతీ సమితి సమావేశం సమితికి చెందిన 1971-72 వ సంవత్సరపు సవరించిన బడ్జెట్ ఎదురను 1972-73 వ సంవత్సరపు బడ్జెట్ ప్రతిపాదనలను ఏకగ్రీవంగా ఆమోదించింది.

సమావేశానికి సమితి అధ్యక్షుడు శ్రీ ఎస్. రఘురామిరెడ్డి అధ్యక్షత వహించారు. 1972-73 వ సంవత్సరం బడ్జెట్ అంచనాలలో 142760 రూపాయల మేరకు మిగులు లభించినట్లు చూపారు. సమావేశంలో ఉపసంఘ గ్రామం పరవంచ్ శ్రీ గోవిందరెడ్డి సమితి అధ్యక్షుడు శ్రీ రమణారెడ్డికి అభినందనలు తెలిపారు. సమితిలోని 82 మంది సభ్యుల 54 మంది సమావేశానికి హాజరైనారు.

ప్రభుత్వ ఆర్ట్సు, సైన్సు కాలేజికి స్వంత భవనాలు

నిన్న ఉదయం ఇక్కడ ప్రభుత్వ ఆర్ట్సు, సైన్సు కాలేజి ఆవరణలో జరిగిన కాలేజి విద్యార్థుల సమావేశంలో రాష్ట్ర విద్యాశాఖ డైరెక్టర్ శ్రీ వి. ప్రతాపరెడ్డి ప్రసంగిస్తూ తనను ఒక అగ్రబోదుడుగా పరిగణించి తనకు ఇబ్బందులు, సమస్యల గురించి తెలియచేయ లనిందని విద్యార్థులనుకోరారు.

విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు ఇబ్బందులు పరిష్కరించడానికి కృషిచేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కళాశాలకు త్వరలో స్వంత భవనాలు ఏర్పాటు అవుతాయని ఆయన చెప్పారు. కాలేజి భవనాలు నిర్మించడానికి పదిహేనులక్షల రూపాయల మొత్తమయినా కాలపరిమితిలో పనిచేయడం అన్న భరించే స్థితిలో లేదని, అన్ని మొత్తాన్ని మహర్బుడానికి ప్రభుత్వం నుంచి విరాళాలు సేకరించడమంటే అవసరం అని డైరెక్టరు తెలిపారు.

కాలేజి భవనాల నిర్మాణానికి ప్రజల నుంచి విరాళాలు సేకరించడానికి విద్యార్థులు కూడా ముందుకు రావాలని ఆయన సూచించారు తొలుత కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ వి.వి. సుబ్రహ్మణ్యశర్మ ముఖ్య అతిథికి స్వాగతం చెప్పారు. శ్రీ కె. రామకృష్ణారావు వందన సమర్పణ చేశారు.

తర్వాత విద్యాశాఖ డైరెక్టరు శ్రీ వి. ప్రతాపరెడ్డ ప్లానిక రోటరీ క్లబ్ సభ్యుల సమావేశంలో రాష్ట్రంలో విద్యాకార్యక్రమాల అమలుగురించి ప్రసంగించారు. సమావేశానికి శ్రీ కె. అనంతరామప్పయ్య అధ్యక్షత వహించారు.

తొలుత డాక్టర్ వేణుగోపాలరావు ముఖ్యఅతిథికి సభికులకు స్వాగతంచెప్పారు. శ్రీ కె. రామకృష్ణారావు వందనసమర్పణ చేశారు.

కర్నూలుజిల్లా వాణిజ్య మండలి

కెమికల్ ఇంజినీరు కేంద్ర ప్రభుత్వ సలహాదారు శ్రీ పి. ఎస్. నాయర్‌కు కర్నూలు జిల్లా ఎగుమతుల వాణిజ్యమండలి తరపున ఒక సమ్మేళనం సమర్పించారు

మెమొరాండంలో కర్నూలు జిల్లాలో అందుబాటులోవున్న ఖనిజ సంపదగురించి వివరించి వాటిని ఉపయోగంలోకి తీసుకొని వచ్చే విషయంలో నిపుణుల సలహా అందుబాటు వుండేటట్లు చూడవ వలసినదిగా కోరారు. జిల్లాలో దొరికే ఖనిజాల గురించి దానిలో ప్రస్తావించారు. ఖనిజసంపద అన్వేషణకు ఆయా ప్రాంతాలలో పూర్తిస్థాయి సర్వే జరిపించాలని కోరారు.

ఆయన జిల్లా పరిశ్రమలు వాణిజ్య మండలి తరపున సమర్పించిన విజ్ఞాపన పత్రాలకి సమాధానం చెబుతూ తాను రాయలసీమ జిలాలలో జరిపిన పర్యటనలో ఆయా ప్రాంతాలలో తాను గమనించిన ఖనిజ సంపదను గురించి వివరించారు. వచ్చే నెలలో ఒక నివేదికను సమర్పిస్తానని ఆయన చెప్పారు. కర్నూలు జిల్లాలో కొత్త పరిశ్రమలు ప్రారంభించే విషయం గురించి తాను జిల్లా కలెక్టరుతో చర్చలు జరిపినట్టు తెలిపారు.

కొత్తగా ప్రారంభించే పరిశ్రమలలో పెక్కుమందికి ఉద్యోగ సౌకర్యాలు కల్పించాలని అన్నారు. సమావేశంలో హిందుస్థాన్ అభివృద్ధి బోర్డుకు చెందిన శ్రీ వీరప్రకాశ్ గౌడ్ కూడా మాట్లాడారు.

నందికొట్కూరులో స్టేట్ బ్యాంకి శాఖ

ఇక్కడికి 18 మైళ్ళ దూరానవున్న నందికొట్కూరులో ఏర్పాటైన స్టేట్ బ్యాంకి శాఖను కర్నూలు జిల్లా కలెక్టరు శ్రీ డి. ఆర్కోట 10 వ తేదీన ప్రారంభోత్సవం చేశారు.

పొదుపు ఉద్యమం ప్రచారం

పొదుపు ఉద్యమం ప్రచారం సందర్భంగా ఇక్కడ జరిగిన సభకు జిల్లా విద్యుద్యోగ శాఖ అధికారి శ్రీ డి. నీలకంఠమూర్తి అధ్యక్షత వహించారు. తొలుత జిల్లా పౌరసంబంధాల శాఖ అధికారి శ్రీ ఎస్. దొరస్వామిరెడ్డి సభికులకు స్వాగతం చెప్పారు. సభలో జాతీయ పొదుపు ఉద్యమం జిల్లా అసిస్టెంటు శ్రీ పి. వెంకటేశ్వరరావు, శ్రీ డి. నారాయణరావు ప్రసంగించారు.

వ్యాస రచన పోటీలు

బాలల దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వ క్షేత్ర ప్రచార శాఖ ట్రెయినింగ్ కాలేజీ ప్లానింగ్ ఫోరం సంయుక్త ఆధ్వర్యాన విద్యార్థులు-ఉపాధ్యాయుల సంఘాలు అన్న అంశంపై జరిగిన వ్యాస రచన పోటీలలో విద్యార్థినులు. విద్యార్థులు పాల్గొన్నారు.

ట్రెయినింగ్ కాలేజీలో ప్లానింగ్ ఫోరం

కర్నూలులోని గవర్నమెంట్ ట్రెయినింగ్ కాలేజీలో ఏర్పాటైనప్లానింగ్ ఫోరంకు ఇటీవల ప్రారంభోత్సవం జరిగింది. ఈ సందర్భంలో ఏర్పాటైన సభకు ప్రిన్సిపాల్ శ్రీమతి పద్మావతి అధ్యక్షత వహించారు. సభలో జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి శ్రీ ఎస్. దొరస్వామిరెడ్డి, కేంద్ర ప్రభుత్వ క్షేత్ర ప్రచారశాఖ అధికారి శ్రీ వి. నారాయణరావు మాట్లాడారు.

తొలుత ప్లానింగ్ ఫోరం కార్యదర్శి శ్రీ కృష్ణారెడ్డి అతిథులకు, సభికులకు స్వాగతం చెప్పారు.

నిరాలా
ఆదాయకరమైనది
TUNGABHADRA INDUSTRIES LTD KURNOOL
Nirala BAR SOAP
ఎక్కువ బట్టలను ఉతుకకలదు.
రోజంతా బట్టలను ఉతకడానికి నిరాలా సబ్బులో ఒకే ఒక చిన్న ముక్క చాలు. బట్టలను పరిశుభ్రంచేసే శక్తిని అత్యధికంగా అది కలిగివుండడమే దీనికి కారణం. తెల్లబట్టలను దగధగ మెరిసేటట్టు, రంగుబట్టలను ప్రకాశవంతంగాను చేయగలదు. అతి సున్నితమైన నేత్రాలు. సింథెటిక్ వస్త్రాలలో సహా అన్ని రకాల బట్టలను దీనితో ఉతుక్కోండి.
తుంగభద్ర ఇండస్ట్రీస్ లిమిటెడ్, కర్నూలు
ASP-TTL-35-TEL

ఆకాశవాణి

బుధవారం, నవంబర్ 24

విజయవాడ (357.1 మీటర్లు)

ఉ॥ 6.10 సుకుందమాల, హిందీభజన్, 7.15 ఎ కె.సి. నటరాజన్ : కారెనిటి, 7.45 హిందీ పాఠం, 8.20 హైదరాబాద్ వచన మ॥ 11.45 హైదరాబాద్ వచన 12.05 చిత్ర తరంగిణి 12 40 తీరికవేళల వినియోగం. చర్చ. విశేషాలు 1.30 హైదరాబాద్ వచన, 2.10 ఎం. ఎల్, వసంతకుమారి, సా॥ 5.30 మంచిరాజు సత్యనారాయణమూర్తి గాత్రం, 6.15 లలిత సంగీతం, 6.30 పదుచ - హిందీలో కార్యక్రమం, 6.45 తెలుగుపాట 7.15 పంజాబీపాట, 7.45 హైదరాబాద్ వచన 8.15 యువధారతి : లలిత సంగీతం. 9.15 ఉభయకుశలోపరి, 9.30 డిబేట్ (ఆంగ్లం). 10.00 మంచిరాజు సత్యనారాయణమూర్తి గాత్రం.

హైదరాబాద్—ఎ (405.4 మీ)

ఉ॥ 6.10 భక్తిరంజని 6.45 గానసుధ, 7.15 టి. ఆర్. సి, అయ్యంగార్. 7.35 నగరవాణి. 8.20 వాసా పద్మనాభం: వీణ. మ॥ 11.45 ఉన్నత పాఠశాలలకు. 12.05 చిత్రసీమ 12.40 విజయవాడవచన 1.30 మహిళా సమాజంలో అణిముత్యాలు. పాటలు 2.10 చిత్రసీమ సా॥ 5.30 విజయవాడవచన 6.30 గ్రామసీమలు 7.15 ఇలువాసిరి 7.30 చిత్రసీమ 7.45 నీలాలు. నాటిక 8.150. ఆర్. సి. అయ్యంగార్. 9.15 చిత్రసీమ. 9.30 డిబేట్ (ఆంగ్లం) 9.45 మళ్ళీ విందాం.

హైదరాబాద్—బి (217.4మీ)

ఉ॥ 7.05 యూనివర్సిటీ అఫ్ ది ఎయిర్ (ఆంగ్లం). 7.35 హిందుస్థాన్ సంగీతం 8.00 కరాటక సంగీతం. 8.20 చిత్రసీమ మ॥ 2.00 పోటీభారత : ఉర్దూ. 2.30 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ) 2.50 హిందుస్థాని సంగీతం. సా॥ 5.30 హిందూస్థాని సంగీతం 6.10 కదంబ కార్యక్రమం (ఉర్దూ) 7.20 ఎలెక్టుబంధం కార్యక్రమం 8.35 మగంపి గీత్. 9.30 ఉర్దూ కార్యక్రమం

మద్రాస్—ఎ (410.7 మీటర్లు)

ఉ॥ 6.35 సంగీతామృతం 7.30 జాన పద గేయాలు 7.45 జాన హిస్ట్రీ వయొలిన్. 9.04 చిత్రగానం. మ॥ 12.04 నాగర్ కోయిల్ టి పిల్. టి. పరోజ 1.00 పెన్డ్ లగన, 2.30 వి. రామచంద్రన్; గాత్రం సా॥ 5.04 కె ఎస్. రామసుబ్రహ్మణ్యం వయొలిన్. 5.30 కార్మికుల కార్యక్రమం. 6.45 చిత్రగానం 7.30 వ్యవసాయదారులకు 8.00 నాటిక. 8.30 ఇగైచెల్వం 9.15 రూపకం 9.30 డిబేట్ (ఆంగ్లం) 10.00 విడుదల చేస్తాయి.

మద్రాస్—బి (211.3 మీటర్లు)

ఉ॥ 6.30 సంగీతధ్వని, 6.35 యూనివర్సిటీ అఫ్ ది ఎయిర్ (ఆంగ్లం). 7.15 కె ఎస్. రామసుబ్రహ్మణ్యం; వయొలిన్. 2.45 సంగీత సంజరి. సా॥ 6.30 లాలం. నాటిక. 7.15 ఇరయి భారతం. 8.15 నాగర్ కోయిల్ టి పిల్. టి. పరోజ. 9.15 ప్పాట్ లైట్. 9.30 పాశ్చాత్య సంగీతం.

సమితి వైజ్ఞానిక సంస్థ కృషి

రాష్ట్రపతి గవర్నరు శ్రీ దేశాయ్ ప్రశంస

హైదరాబాద్, నవంబరు 22 — ప్రపంచ సమితి వైజ్ఞానిక సంస్థ రజతోత్సవం సందర్భంగా అఖిలభారత సమితి వైజ్ఞానిక సంస్థ జాతీయనాయకుడు రాష్ట్రగవర్నరు శ్రీ ఖండూభాయ్ దేశాయ్ నిన్న ఇక్కడ ప్రారంభోత్సవం చేశారు.

విద్య సంస్కృతి పెంపునకు గొప్ప సేవలనిస్తున్న వైజ్ఞానిక సంస్థలన్నీ ప్రపంచ పటంలో సంస్థను కాపాడవలసిన విధి భారతీయ ఆర్థికంగా అభివృద్ధి చెందిన దేశాలపైనే వుందని ఆయన ఈ సందర్భంగా చెప్పారు.

రాజకీయ రంగంలో సమితి వివిధమైన వృత్తికి విరక్తాస్థితి విద్యార్థులకు పెద్ద కార్యక్రమాన్ని చేపట్టడం ద్వారా ప్రపంచంలో ఉద్రిక్తతను తగ్గించడంలో వైజ్ఞానిక సంస్థ అమోఘమైన కృషి చేసిందని శ్రీ దేశాయ్ అన్నారు.

మానవజాతి భౌతికంగా, నైతికంగా, సాంస్కృతికంగా అభివృద్ధి చెందాలంటే, మొదటగా సహకారంతో జీవించడం నేర్చుకోవాలని ఆయన చెప్పారు.

ప్రపంచం ఎదుర్కొంటున్న సమస్యలకు యుద్ధం పరిష్కారమార్గంకాదన్న కర్తవ్యానికి అందరూ బద్ధులవ్వాలని గవర్నరు అన్నారు.

భారతదేశంలోని సమితి సమాచార కేంద్రం డైరెక్టర్ శ్రీ డుడాల్కర్ జ్ఞాపకాలు తూ సంస్థ 25 వ వార్షికోత్సవం ప్రపంచ విద్యాభివృద్ధికి దీక్షవహించడానికి అవకాశం కలిగించిందని చెప్పారు.

వెనుకబడిన తరగతుల జాబితా

ప్రధాని శ్రీమతి గాంధికి శ్రీ గౌతులచ్చన్న విజ్ఞప్తి

హైదరాబాద్, నవంబర్ 22 — రాష్ట్రపతి ఉత్తర్వులు 'ఇండియా' పేర్కొనబడిన తరగతుల జాబితా తయారు చేయడానికి దీటుగా రాజ్యాంగాన్ని త్వరలో సవరించాలని అఖిలభారత వెనుకబడిన తరగతుల సమాఖ్య అధ్యక్షులు శ్రీ జి. లచ్చన్న ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధికి విజ్ఞప్తి చేశారు.

గత వారం చివరలో ప్రధానికి వ్రాసిన లేఖలో ఆయన ఈ విజ్ఞప్తి చేశారు. ఇతర వెనుకబడిన తరగతుల సాంఘిక, విద్యా, ఆర్థిక అభివృద్ధి ఇవి అవసరమని ఆ లేఖలో తెలియజేశారు.

ఈ వివరాలు గురించి శ్రీ లచ్చన్న గత 17 వ తేదీన ప్రధానితో చర్చించారు. ప్రస్తుత సమావేశంలో నే రాజ్యాంగ సవరణ తీసుకొన్నారన్న ఆశాభావాన్ని ఆ లేఖ ఆయన వ్యక్తం చేశారు. సవరణ తీసుకొచ్చే వరకూ 1956 వరకు అనుసరించిన వెనుకబడిన జాతుల జాబితాను పునరుద్ధరించాలని ఆయన కోరారు.

న్యూఢిల్లీ, నవంబర్ 22 — ఉరిశిక్షా తుపాను బాధితులు ఎదుర్కొంటున్న సమస్యలు గురించి ప్రధాని సానుభూతితో విన్నారని ఆంధ్రప్రదేశ్ కు 75 వేల రూపాయలు ప్రధాని జాతీయ సహాయనిధికి జపాన్ ప్రభుత్వం విరాళంగా ఇచ్చింది.

ప్రఖ్యాత శాస్త్రవేత్త డాక్టర్ సి. వి. రామన్ గౌరవార్థం విడుదలచేసిన 20 పైసల తపాలా బిళ్ళ

క్యాబరే నృత్యాలపట్ల నిరసన

బెంగుళూరు, నవంబరు22 — ఇక్కడ నగరం మధ్యలోగల గాంధీనగరంలోని అటుంటమైనహోటలులో జరిగే "క్యాబరే నృత్యాలపట్ల నిరసనగా కొందరు క్రీస్తుసహా వందమంది నిన్న హోటలు ఎదుట నిరసన ప్రదర్శనలు చేశారు.

క్యాబరే నృత్యాలు భారతీయ సంస్కృతికి, భారతీయ మహిళ గౌరవానికి వ్యతిరేకంగా వున్నాయని, అందువల్ల వైశ్యులను రద్దుచేయవలెనని ప్రదర్శకులు విజ్ఞప్తి చేశారు.

ఈ "నగ్న నృత్యాలను" రద్దుచేయడానికి ప్రభుత్వం వర్తమానం కొనకపోతే నచ్చేవారం ఈ 'ఆందోళన ఉగ్రరూపం దిరింపగలదని కూడా సమావేశంలో ప్రదర్శకులు హెచ్చరించారు.

ఈ ప్రదర్శనను నవకన్నడిగ సంఘటన నిర్వహించింది.

చైనా నాయకత్వంలో తీవ్ర విభేదాలు

హాంకాంగ్, నవంబరు 22 — ప్రధాని చౌ-ఎన్-లై నాయకత్వాన పీకింగ్ వచ్చిన ఉత్తర వియత్నాం ప్రతినిధి వర్గంతో విన్న పీకింగ్‌లో చైనా కమ్యూనిస్టులు, ప్రభుత్వ అధికారులు జరిపిన సమావేశానికి హాజరైన చైనా నాయకత్వంలోని ప్రముఖులు కొందరు హాజరుకాకపోవడం ఒక విశేషం.

ఉత్తర వియత్నాంపట్ల చైనా సంపీడన భావం ప్రకటించిన ఈ ముఖ్యమైన సమావేశానికి చైనా నైతిక అధ్యక్షుడులలో ఒకరూ రాలేదు.

చైనా ప్రజారిపబ్లిక్ స్థాపనకి చెందిన వర్షపేనాపతి హువాంగ్ యుంగ్ షెంగ్‌గాని, విమానదళాధిపతి పూ హ్సాన్ కాని, నావికాదళం వస్తు పొలిటికల్ కమిస్సార్ లీ హ్సాన్-పెంగ్ కాని, ఉపసేనాపతి చియాహుయి-పో కాని ఈ సమావేశంలో పాల్గొనలేదు. వీరంతా పొలిట్ బ్యూరో సభ్యులు. అయితే దేశంలో వీరే రాజకీయంగా ప్రముఖ స్థానాలలో వున్న వారి పూర్తి జాబితా లేదు.

ఇంతకు ముందు ఆల్బేనియన్ పార్టీ వార్షికోత్సవం సందర్భంగా హాజరైన వారంతా ఇప్పుడు పీకింగ్ ప్రతినిధి వర్గంతో సమావేశానికి హాజరైనారు.

నవంబర్ 15 న అధ్యక్షుడు అయిన చేయిర్ పెన్సెస్ క్రీడోత్సవాల ముగింపు సందర్భంగా జరిగిన సభకు కూడా వీరే హాజరైనారు.

ప్రధాని చౌ-ఎన్-లై నాయకత్వాన గల ఈ అధికారులతోపాటు సమావేశానికి వైస్ చైర్మన్ మావో సతీమణి చియాంగ్-చింగ్, పోలిట్ బ్యూరోలోని నలుగురు సభ్యులతో పాటు సభ్యులలో ముగ్గురు హాజరయినారు.

సాధారణం ప్రకారం అధికారుల పేరు పేర్కొనడం జరిగింది.

మిలిటరీ కమిషన్ వైస్-చైర్మన్ యెహ్-చున్-యు, షాంఘై రాజకీయ వాయకులైన యావ్ చియాన్, మావో లెన్ యువాన్, ఉప ప్రధాని లిసిన్-ఎన్ లు హాజరయినారు.

1969 ఏప్రిల్‌లో జరిగిన చైనా పార్టీ కొత్తదైన మహాసభల పోలిట్ బ్యూరోకు ఎన్నికైన ప్రముఖులలో అనేకమంది పేర్లు ఇప్పుడు వినబడకపోవడం, కడచిన రెండున్నర సంవత్సరాలుగా పార్టీ నాయకత్వంలో పాగుతున్న తీవ్రమైన రాజకీయ పోరాటానికి నిదర్శనంగా పరిశీలకులు పేర్కొంటున్నారు.

డాంగ్ టోస్ట్

నిన్నరాత్రి విందు సందర్భంగా ఉభయ న్యాయం అనంతరం ఉత్తర వియత్నాం ప్రధాని ఫామ్-వాన్ డాంగ్ చైర్మన్ మావో జేడాంగ్‌కి, ప్రధానిచౌ-ఎన్-లైకి టోస్ట్ యిచ్చారు. అయితే ఉపాధ్యక్షుడైన లిన్-పియావో పేరెక్కడా పేర్కొనలేదు. ఇది లిన్ రాజకీయ పతనం ద్వారా వస్తున్నదనడానికి నిదర్శనమని పరిశీలకులు అంటున్నారు.

కర్నూలులో జోనల్ ఆటల పోటీలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కర్నూలు, నవంబర్ 22 — ఇటీవల ఇక్కడ జరిగిన కర్నూలు ప్రాంతం విద్యార్థుల ఆటల పోటీల ముగింపు సందర్భంగా నిర్వాహకుడు సభలో కర్నూలు పోలీసు సూపరింటెండెంట్, శ్రీ ఎం. మహేంద్రరెడ్డి ప్రసంగిస్తూ, శరీర దార్ఢ్యాన్ని పెంచుకొనవలసిందని విద్యార్థులకు, యువకులకు విజ్ఞప్తి చేశారు.

ఆటపాటల ఆకర్షణ పెంపొందించుకోవలని విద్యార్థులను కోరారు. ఆటలవల్ల కలిగే ప్రయోజనాలను ఆయన వివరించారు. తొలుత జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ ఎ. నాగభూషణరావు సభికులకు స్వాగతం చెప్పారు. జోనల్ చైర్మన్ శ్రీ అబ్దుల్ గని నివేదికను చదివారు. మహిళాకళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి కె. హేమలత పోటీలలో గెలుపొందినవారికి బహుమతి ప్రదానం చేశారు.

రైల్వే ఉద్యోగులకు కుటుంబ నియంత్రణ ఇతివృత్తంగా చిన్న కథల పోటీ

న్యూఢిల్లీ, నవంబరు 22 — రైల్వేబోర్డు అధికారులు రైల్వే ఉద్యోగులకు కుటుంబ నియంత్రణ ఇతివృత్తంగా ఉండే చిన్న కథల పోటీని నిర్వహిస్తున్నారు.

పోటీని తెలుగుతో సహా 14 భారతీయ భాషలలో నిర్వహిస్తారు.

ప్రతి భాషలోను ప్రథమ బహుమతి పొందిన కథకు రు 150. ద్వితీయ బహుమతి పొందిన కథకు రు. 50 లను ఇస్తారు.

పోటీలో గెలుపొందిన వారికి వచ్చే ఏప్రిల్‌లో రైల్వేల వారోత్సవాల సందర్భంగా ఏర్పాటయ్యే సభలో బహుమతులను ఇస్తారు.

క్రీడాభిరామం

చైనాలో భారత జట్టుకు విశేషమైన గౌరవం

పీకింగ్‌నుంచి తిరిగివచ్చిన శ్రీ రంగరామానుజం వెల్లడి

న్యూఢిల్లీ, నవంబరు 22 — పీకింగ్‌లో జరిగిన ఆఫ్రో-ఆసియన్ టేబుల్ టెన్నిస్ పోటీలలో పాల్గొన్న భారత జట్టుకు చైనా ప్రజలు అన్ని ఆతిథ్యతో పాటు సహకారం నిచ్చారనీ జట్టు నాయకుడు శ్రీ టి. డి. రంగరామానుజం నిన్న రాత్రి ఇక్కడ ప్రకటించారు.

ఆయన నిన్న రాత్రి పీకింగ్‌నుంచి తిరిగి వచ్చారు.

పీకింగ్‌లో సౌహార్దపూర్వకమైన వాతావరణమే వున్నదనీ భారత జట్టు అందరూ గౌరవించారనీ ఆయన చెప్పారు.

అక్కడ జరిగిన పోటీలు బ్రహ్మాండమైనవని శ్రీ రంగరామానుజం అన్నారు.

ఈ పోటీలు ప్రతి సంవత్సరం జరుగుతాయా జరగవా చెప్పడం కష్టమనీ, ఈ విషయంపై బోర్డు మెంబర్స్‌ను నిర్వహిస్తున్న దేశాలు నిర్ణయం గైకొనాలని ఆయన తెలియజేశారు.

వచ్చే సంవత్సరం ఫిబ్రవరిలో బెంగుళూరులో జరిగే టేబుల్ టెన్నిస్ పోటీలలో కొన్ని ఆసియా దేశాలు పాల్గొనబోవా అని అడిగిన ప్రశ్నకు కొన్ని దేశాలు ఉపసంహరించుకొన్నట్లు తనకు తెలియదని ఆయన పేర్కొన్నారు.

పీకింగ్ పోటీలలో పాల్గొనడంవల్ల భారత జట్టుకు మంచి అనుభవం వచ్చిందనీ టేబుల్ టెన్నిస్‌లో ప్రపంచంలోని గొప్ప ఆటగాళ్ళతో ఆడకు వంటిందించిన పొందే అవకాశం భారత క్రీడాకారులకు లభించిందని అన్నాడు.

పదకొండుమంది సభ్యులుగల భారత టేబుల్ టెన్నిస్ ఆటగాళ్ళకు విమానాశ్రయం వద్ద స్వాగతం లభించింది. ఆటగాళ్ళతో పాటు చైనా దౌత్య కార్యాలయంలో రెండవ కార్యదర్శి యున్ కూడా వచ్చారు.

రంజీ ట్రోఫీకి ఆంధ్ర జట్టు ఎన్నిక

డిసెంబరు 5, 6 తేదీలలో గుంటూరులో జరుగుతుందట

గుంటూరు, నవంబర్ 22 — రంజీ ట్రోఫీలో పాల్గొనే ఆంధ్ర క్రికెట్ జట్టుకు నిన్న జరిగిన నిర్ణయం డిసెంబరు అయిదవ తేదీలో ఇక్కడ పెడెడ్ గ్రౌండ్స్‌లో జరుగుతుందని రాష్ట్ర క్రికెట్ సంఘం కార్యదర్శి శ్రీ సి. ఎస్. వెంకటేశ్వరరావు తెలియజేశారు.

డిసెంబరు 11, 12, 13 తేదీలలో కన్పూరులో ఆంధ్ర జట్టు కెరళతో పోటీ చేస్తుంది.

కాకినాడలో హైదరాబాద్‌పై డిసెంబరు 18 19 20 జరుగుతుంది.

మైసూరు జట్టుపై విజయవాడలో జనవరి 8 9 10 తేదీలలో జరుగుతుంది.

ఉమ్మడి రాష్ట్రపై గుంటూరులో జనవరి 21, 22, 23 తేదీలలో జరుగుతుంది.

దేశ ప్రయోజనాలకు కార్మికుల కృషి

ఎ. ఐ. టి. యు. సి. సభకు సందేశంలో ప్రధాని విజ్ఞప్తి

నాగపూర్, నవంబరు 22 — ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నా పంచవర్షప్రణాళికలకు అతీతంగా దేశ ప్రయోజనాలకు కార్మికులు, కార్మిక నాయకులు ప్రాధాన్యత నీయగలరన్న పూర్తి విశ్వాసం తనకు గలదని ప్రధాని శ్రీమతి ఇందిర నిన్న అన్నారు.

నేడు దేశం అసూహ్యమైన, బ్రహ్మాండమైన సమస్యను ఎదుర్కొంటున్నదని. ఈ సమస్యను ఎదుర్కొనడానికి అధికోత్పత్తి ప్రధానమైనవాటి ఒకటని ఆమె పేర్కొన్నారు.

ప్రజలలో సమైక్యత, కర్తవ్యదీక్షకు పారిశ్రామిక రంగంలో కార్మికులు, యజమానుల కృషి మద్దతుగా వుండవలెనని శ్రీమతి ఇందిర వివరించారు.

భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు 19 వ వార్షిక సమావేశం ప్రారంభోత్సవం సందర్భంగా ఆమె ఒక సందేశం పంపుతూ అలా అన్నారు.

రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి, లోకసభ స్పీకర్ శ్రీ ధిల్లాన్, ఇంకా పలువురు నాయకులు సందేశాలు పంపించారు.

కలకత్తాలో కర్ఫ్యూ

రాజకీయ పార్టీల మధ్య కొట్లాటల ఫలితం

కలకత్తా, నవంబరు 22 — ప్రమాదస్థాయిగల రెండు రాజకీయ పక్షాల మధ్య అయిదు రోజులతో కొట్లాటలు జరిగినందువల్ల ఖర్దా పోలీసు స్టేషన్ ప్రాంతంలో నిన్న ఎనిమిది గంటల పాటు కర్ఫ్యూ విధించారు.

ఈ కొట్లాటలలో ఒక వ్యక్తి మరణించాడు.

నేటి తెల్లవారుజామున కర్ఫ్యూ రద్దు చేశారు.

విపణి వీధి

విజయవాడ

విజయవాడ, నవంబరు 22 —

బులియన్ మార్కెట్

పెండి 1 కి.గ్రా	517.00
పెండి 10 గ్రా.	5.25

కొబ్బరి కాయలు (1000)

విజయవాడలో	(కొత్తవి)	350.00
	(పాతవి)	400.00
పాలకొల్లులో	(కొత్తవి)	320.00
	(పాతవి)	450.00
అమలాపురంలో	(కొత్తవి)	340.00
	(పాతవి)	440.00

ధాన్యం

అక్కుబ్బ (పాతవి)	100 కి. గ్రా.	86.66
	(కొత్తవి)	56.00
నెంబర్లు (పాతవి)		93.33

బియ్యం

అక్కుబ్బ (పాతవి)	100 కి. గ్రా.	132.00
	(కొత్తవి)	90.00
నెంబర్లు (పాతవి)		145.00

అపరాలు

కందులు	124.00
మినుములు	180.00
పెసలు	135.00
శనగలు	106.00
వేరుశనగకాయ	113.04
వేరుశనగపప్పు	—
వేరుశనగనూనె	390.00

హైదరాబాద్ ధరవరలు

(ధరలు 100 కి. వి. లకు)

హైదరాబాద్, నవంబర్ 22 — శ్రీ కె. జయప్రకాష్ రావ్ అండ్ కంపెనీ వారి పచ్చి నేటి ధరవరలు ఈ కింది విధంగా వున్నాయి. ఫోన్ నెం. 43989.

తెల్లజొన్నలు	116.00	118.00
పసుపుజొన్నలు	100.00	105.00
పచ్చజొన్నలు	75.00	89.00
వరుసు	110.00	150.00
కందులు	125.00	130.00
చిన్న కందులు	—	—
ఎర్ర కందులు (చిన్నవి)	115.00	123.00
పెసలు	125.00	140.00
మినుములు	170.00	175.00
శనగలు	95.00	119.00
ఉలవలు	100.00	110.00
బెల్లం	110.00	130.00
పత్తి	70.00	80.00
పైదులు	70.00	72.00
మొక్కజొన్నలు	60.00	63.00
మిరపకాయలు	170.00	230.00
చింతపండు	90.00	160.00
ఎల్లిగడ్డలు	68.00	135.00
ఉల్లిగడ్డలు	36.00	48.00
గోధుమలు	110.00	120.00
ఎర్రగోధుమలు	—	—
తుమ్మలు	114.00	115.00
మప్పులు	190.00	240.00
ఇలాతిపలుకుల (పెద్దవి)	218.00	—
అముదాలు	127.00	128.00
పెద్ద కందిపప్పు	180.00	190.00
చిన్న కందిపప్పు	175.00	178.00
పెసరపప్పు	180.00	130.00
మినపప్పు	248.00	250.00
శనగపప్పు	125.00	126.00
పిరికినగపప్పు	150.00	175.00
ధనియాలు	190.00	240.00
ఇలాతికాయ	75.00	120.00
పాంబాలు	150.00	165.00

రష్యన్ భాషలో సర్టిఫికేట్ పరీక్షలు

హైదరాబాద్, నవంబరు 22 — రష్యన్ భాషలో సర్టిఫికేట్ పరీక్షలు డిసెంబరు 6 7 తేదీలలో మధ్యాహ్నం రెండు గంటకు హైదరాబాద్‌లోని ఇందో-సోవియట్ సాంస్కృతిక సంస్థ కార్యాలయంలో జరుగుతాయి. సంస్థ ప్రధాన కార్యదర్శి ఇక్కడ ప్రకటించారు.







ఎక్సైడ్ నాణ్యత సాటిలేనిది

మద్రాసు, వైజాగ్, ఆంధ్రప్రదేశ్, కేరళకు మెయిన్ ఏజెంటు
ది జనరల్ ఎలెక్ట్రిక్ కంపెనీ ఆఫ్ ఇండియా లి.,
మద్రాసు - కోయంబత్తూరు - బెంగుళూరు - సికింద్రాబాద్ - ఎర్నాకులం.

Aries

రేపే పద్మశ్రీ N.T.రామారావు సమర్పించు అపూర్వకానుక!
ఈదినువ కేంద్రాలలో ఉదయం ఆటతో ప్రారంభం!

విజయవాడ	వినోదా, ఊర్వశి 70 MM
విశాఖపట్నం	శ్రీరామకృష్ణ, దసపల్లా చిత్రాలయ
గుంటూరు	శేష్ మహల్, కృష్ణ మహల్
కాకినాడ	పద్మనాభ, లక్ష్మీ టాకీస్
నెల్లూరు	శ్రీరామ్ (A C), లీలామహల్
రాజమండ్రి	అప్సర, జయశ్రీ
ఏలూరు	కేసరి
మచిలీపట్నం	వేంకటేశ్వర
విజయనగరం	అలంకార్
తెనాలి	సత్యనారాయణ
గుడివాడ	శ్రీనివాస
భీమవరం	శ్రీనివాస
చీరాల	నాజ్
ఒంగోలు	శ్యాంప్రసాద్
తణుకు	శ్రీ వీరనారాయణ
తాడేపల్లిగూడెం	కృష్ణబాలాజీ
అనకాపల్లి	రమణాపిక్చర్ పాలెస్
అమలాపురం	వేంకటేశ్వర
శ్రీకాకుళం	సీతారామ
పాలకొల్లు	రత్నంటాకీస్
అనంతపూర్	శ్రీవేంకటేశ్వర
తిరుపతి	పళని
కర్నూలు	శ్రీసాయిబాబా
కడప	కృష్ణా
బళ్ళారి	నటరాజ్ 70 M-M-A.C
చిత్తూరు	శ్రీనివాస
ప్రొద్దుటూరు	అన్వర్ టాకీస్
హైదరాబాద్	సుదర్శన్ (A Cooled), రీగల్
సికిందరాబాద్	రాజేశ్వర్
వరంగల్	నవీన్
నిజామాబాద్	పిక్చర్ పాలెస్
ఖమ్మం	వెంకటలక్ష్మి
మహబూబ్‌నగర్	నటరాజ్

శ్రీ విజయ వేంకటేశ్వర ఫిలింస్
పవిత్రహృదయాలు
స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: A.C. త్రిలోక్ చందర్ M.A
నిర్మాత: C.S. రావు :: సంగీతం: T. చలపతిరావు
ఆంధ్ర: సిడెడ్: జయలక్ష్మి
నైజాం: వేంకటేశ్వర మూవీస్
మైసూర్: సముద్ర మూవీస్
చిత్తూరు: విజయనిర్మల

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-2, Editor : Narla Venkateswara Rao.